https://epaper.dksaardyamlochaatimpu.com

E-mail: dkchaatimpu80@gmail.com RNI. NO. APTEL/2008/26737




# డీకే సారథ్యంలో చాటింపు

తెలంగాణ దిన పత్రిక

హైదరాబాద్ సంపుటి : 17 సంచిక : 310 ఎడిటర్ : పూసాల శ్రీనివాస్ శుక్రవారం, సెప్టెంబర్,11, 2026 పేజీలు : 8 వెల : రూ.1/-


## ఆర్టీసీని నిర్వీర్యం చేసిన బీఆర్ఎస్ ప్రభుత్వం: మంత్రి పొన్నం



హైదరాబాద్, సెప్టెంబర్ 10: ఆర్టీసీ పేద ప్రజలకు లైఫ్ లైన్ లాంటిదని తెలంగాణ రోడ్డు, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకార్ అభివర్ణించారు. గురువారం అసెంబ్లీలో ఆర్టీసీపై సభ్యులు అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానం ఇచ్చారు. హైదరాబాద్‌లో మినీ ఆర్టీసీ బస్సులు ఏర్పాటు చేయాలని చూస్తున్నామని తెలిపారు. హైదరాబాద్ నగరంలో 540 ఎలక్ట్రికల్ బస్సులు నడుస్తున్నాయని వివరించారు. ప్రజా ప్రభుత్వం వచ్చిన రోజే అసెంబ్లీ నుంచి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించామని గుర్తు చేశారు.గత ప్రభుత్వం టీజీఎస్ఆర్టీసీని నిర్వీర్యం చేసిందని మండిపడ్డారు. ఆర్టీసీ డిపోలలో సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. యాదాద్రి జిల్లాలోని వంగపల్లి మండలంలో ఆర్టీసీ ఎక్స్‌ప్రెస్ బస్సులు ఆగే విధంగా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అలాగే ఆసిఫాబాద్, కాగజ్ నగర్‌లో ఆర్టీసీ డిపోల సమస్యలు పరిష్కరిస్తామన్నారు. మిర్యాలగూడలో నూతన డిపో ఏర్పాటుపై త్వరలో నిర్ణయం తీసుకుంటామని ప్రకటించారు. చనిపోయిన ఆర్టీసీ డ్రైవర్ శంకర్ కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుందని మంత్రి పొన్నం ప్రభాకర్ వివరించారు.

## బ్రిక్స్ సదస్సుకు భారీ భద్రతా ఏర్పాట్లు..

### 500 సీసీటీవీ కెమెరాలు.. 7,000 మంది భద్రతా సిబ్బంది



**న్యూఢిల్లీ,సెప్టెంబర్,10:** దేశరాజధాని ఢిల్లీ నగరం బ్రిక్స్ సదస్సుకు సిద్ధమవుతోంది. ఈ నేపథ్యంలో ఢిల్లీలో అధికారులు భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు. 18వ బ్రిక్స్ సదస్సు ఢిల్లీలో సెప్టెంబర్ 12, 13వ తేదీల్లో జరగనుంది. 11వ తేదీ నుంచే అతిథులు రానున్నారు. అక్కడి భారత్ మండపంలో జరగనున్న ఈ అంతర్జాతీయ సదస్సుకు రష్యా అధ్యక్షుడు పుతిన్, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్, ఇరాన్ అధ్యక్షుడు పెజెష్కియన్ వంటి నేతలు హాజరవుతున్నారు. అందుకే భారీ భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. సదస్సు జరిగే ప్రాంతాలతోపాటు, అతిథులు బస చేసే హోటళ్ల వద్ద కనీవిని ఎరుగని భద్రతా ఏర్పాట్లు చేశారు. దాదాపు 500 సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేశారు. తుగ్లక్ రోడ్ పోలీస్ స్టేషన్‌లో కంట్రోల్ రూం ఏర్పాటు చేశారు. 7,000 మంది భద్రతా సిబ్బందిని నియమించారు. వీరిలో ఢిల్లీ పోలీసులతోపాటు పారామిలిటరీ దళాలు, ఎన్ఎస్‌జీ, ఐబీ, ఇతర విభాగాలకు చెందిన సిబ్బంది పని చేస్తున్నారు. మరోవైపు అంతర్జాతీయ అతిథులు వస్తున్నందున ఢిల్లీ నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దారు. న్యూఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు సుందరీకరణ బాధ్యతలు చేపట్టారు. 15,000కుపైగా పూల మొక్కల్ని ఏర్పాటు చేశారు. బ్రిక్స్ సదస్సుకు ప్రధాని మోదీ నేతృత్వం వహిస్తారు. పుతిన్, జిన్‌పింగ్, పెజెష్కియాన్‌తోపాటు దక్షిణాఫ్రికా అధ్యక్షుడు సిరిల్ రమఫోసా వంటి నేతలు హాజరవుతున్నారు. బ్రెజిల్, ఈజిప్ట్, ఇథియోపియా, ఇండోనేసియా, ఇరాన్, సౌదీ అరేబియా, యూఏఈ వంటి 11 దేశాలకు చెందిన ప్రతినిధులు ఈ సదస్సుకు హాజరుకానున్నారు. ఈ సదస్సులో బ్రిక్స్ సభ్య దేశాల మధ్య వ్యాపారం, వాణిజ్యం, పెట్టుబడులు, భద్రత, సహకారం, రవాణా, సరఫరా, టెక్నాలజీ వంటి అంశాలపై చర్చలు, ఒప్పందాలు ఉంటాయి. ఇండియా ఈ సదస్సు నిర్వహిస్తుండటం ఇది నాలుగోసారి. గతంలో 2012, 2016, 2021లో బ్రిక్స్ సదస్సు నిర్వహించింది.

## రేవంత్ రెడ్డిపై సభాహక్కుల ఉల్లంఘన నోటీసులు ఇస్తాం: హరీశ్‌రావు



**హైదరాబాద్,సెప్టెంబర్,10:**కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా వేదికగా ఫేక్ అకౌంట్లను సృష్టించి ప్రతిపక్షాలపై అత్యంత దుర్మార్గమైన దాడికి పాల్పడుతోందని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. కాంగ్రెస్ నాయకులే స్వయంగా నిర్వహిస్తున్న ఒక ఫేక్ అకౌంట్‌లోని పోస్టులను పట్టుకుని, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ వేదికగా ప్రస్తావించడం కన్నా దౌర్భాగ్య పరిస్థితి మరొకటి లేదని ఎద్దేవా చేశారు.తాజాగా సోషల్ మీడియాలో కలకలం రేపుతున్న 'సంధ్యా రావు' అనే ఫేక్ అకౌంట్ వెనుక కాంగ్రెస్ పార్టీ హ్యాండ్లర్లే ఉన్నారని హరీశ్‌రావు ఆరోపించారు. ఆ నకిలీ ఖాతాలో చేసిన వ్యాఖ్యల ఆధారంగా ముఖ్యమంత్రి శాసనసభను తప్పుదోవ పట్టించారని, దీనికి బాధ్యత వహిస్తూ రేవంత్ రెడ్డి వెంటనే సభకు, ప్రజలకు బేషరతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. సదరు ఫేక్ అకౌంట్‌పై తక్షణమే సమగ్ర విచారణ జరిపించి, దాని వెనుక ఉన్న ముఠాను అరెస్ట్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అసెంబ్లీని తప్పుదోవ పట్టించిన అంశంపై ముఖ్యమంత్రిపై సభా హక్కుల ఉల్లంఘన నోటీసు ఇస్తామని... అలాగే ఈ పరువు నష్టం, నకిలీ ఖాతాల వ్యవహారంపై పోలీసులకు అధికారికంగా ఫిర్యాదు చేయనున్నట్లు స్పష్టం చేశారు.

## చెరువుల్లో గణేష్ నిమజ్జనాలు.. హైడ్రా కమిషనర్ రంగనాథ్ కీలక ప్రకటన




**హైదరాబాద్,సెప్టెంబర్,10:**నగరంలో వినాయక నిమజ్జన ఏర్పాట్లపై వ స్తున్న వ్యతిరేక ప్రచారాలపై హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ ఫుల్ క్లారిటీ ఇచ్చారు. చెరువుల్లో గణేష్ నిమజ్జనానికి తాము ఎప్పుడూ వ్యతిరేకం కాదని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడి యాతో మాట్లాడుతూ.. 'హైడ్రా' ఆధ్వర్యంలో అభివృద్ధి చేస్తున్న చెరువుల్లో విగ్రహాల నిమజ్జనానికి పూర్తిగా అనుమతి లేదంటూ సోషల్ మీడియాలో జరుగుతున్న దుష్ప్రచారాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. ప్రజలు ఎలాంటి అసత్య ప్రచారాలను నమ్మవద్దని కోరారు. కేంద్ర ప్రభుత్వం నోటిఫై చేసిన నాలుగైదు చెరువుల వద్ద మాత్రమే ఆంక్షలు ఉన్నాయని స్పష్టం చేశారు.దేశంలో ప్రప్రథమంగా బయో డైవర్సిటీ అమీన్ పూర్ చెరువును గుర్తించారని రంగనాథ్? గుర్తు చేశారు. నేచురల్ వెట్ ల్యాండ్ కింద కాప్రా చెరువును కేంద్రం గుర్తించిందని తెలిపారు. కాప్రా చెరువులో ప్రస్తుతం నీళ్లు లేవని, అక్కడ సమస్యలను సృష్టించవద్దని విజ్ఞప్తి చేశారు. ఇక నగరంలోని మిగతా అన్ని చెరువుల్లోనూ వినాయక నిమజ్జనాలు యథావిధిగా జరుగుతాయని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా ప్రధాన నీటి వనరులు, చెరువులు దెబ్బతినకుండా ఉండేలా ఉత్సవ కమిటీలకు ఇబ్బంది కలగకుండా ప్రత్యేకంగా బేబీ పాండ్స్ ఏర్పాటు చేస్తున్నట్లుగా తెలిపారు. హైడ్రా పునరుద్ధరిస్తోన్న చెరువుల వద్ద ఎలాంటి ఆంక్షలు లేవని.. ఉత్సవాలను ప్రశాంతంగా, పర్యావరణ హితంగా నిర్వహించుకునేలా అందరూ సహకరించాలని కమిషనర్ రంగనాథ్ విజ్ఞప్తి చేశారు.

## బొల్లారం ఆయుధాల కేసులో బిగ్ ట్విస్ట్.. ముగ్గురు ఆర్మీ అధికారుల అరెస్ట్!



, సికింద్రాబాద్: బొల్లారం మద్రాస్ రెజిమెంట్ ఆయుధాల చోరీ కేసులో కీలక పురోగతి చోటుచేసుకుంది. కేసు దర్యాప్తులో భాగంగా ముగ్గురు సీనియర్ ఆర్మీ అధికారులను అరెస్ట్ చేసినట్లు సమాచారం. తదుపరి విచారణ కోసం వారిని ఢిల్లీలోని ఆర్మీ ప్రధాన కార్యాలయానికి తరలించినట్లు తెలుస్తోంది. ఆయుధాల మాయం వెనుక అసలు కుట్ర ఏంటి? ఎవరి కోసం ఈ చోరీకి పాల్పడ్డారు? అనే కోణాల్లో దర్యాప్తు కొనసాగుతోంది. కాగా, నలుగురు అగ్నివీర్ గార్డులు అందించిన కీలక సమాచారం తోనే దాదాపు పది రోజుల తర్వాత ఆయుధాల చోరీ వ్యవహారం గుట్టు రట్టయినట్లు సమాచారం. శిక్షణ కోసం ఉపయోగించే ఆయుధాలకు సాధారణంగా కోడింగ్ నంబర్లు ఉండవని గుర్తించిన నిందితులు.. పక్కా ప్రణాళికతో సుమారు మూడు నెలల పాటు విడతల వారీగా ఆయుధాలను మాయం చేసినట్లు దర్యాప్తులో వెల్లడైనట్లు సమాచారం. వర్షం పడిన ఓ రాత్రి ఆయుధాగారం తాళాలు పగలగొట్టి.. బయటి వ్యక్తులు చోరీకి పాల్పడినట్లు నమ్మించే ప్రయత్నం చేసినట్లు సమాచారం. అంతకుముందు ప్రతిరోజూ రాత్రి 10 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు సీసీ కెమెరాలను నిలిపివేయడం, విధుల్లో ఉన్న గార్డులను ఇతర పనులకు పంపించడం వంటి చర్యల ద్వారా ఆయుధాలను బయటకు తరలించినట్లు దర్యాప్తు అధికారులు అనుమానిస్తున్నారు. ఈ వ్యవహారంలో 12 అత్యాధునిక ఆయుధాలతో పాటు సుమారు 2 వేల రౌండ్ల బుల్లెట్లు మాయమైనట్లు సమాచారం. ఈ మందుగుండు సామగ్రి మొత్తం సుమారు క్వింటా బరువు ఉంటుందని తెలుస్తోంది. భారీ మొత్తంలో ఆయుధాలు, బుల్లెట్లు ఎలా బయటకు వెళ్లాయి? వాటిని ఎక్కడికి తరలించారు? అన్నదానిపై అధికారులు దృష్టి సారించారు. ఈ కేసు తీవ్రత దృష్ట్యా డిఫెన్స్ ఇంటెలిజెన్స్, మిలిటరీ పోలీస్ అధికారులు రంగంలోకి దిగారు. అరెస్టయిన అధికారుల కాల్ డేటా, బ్యాంకు లావాదేవీలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు.

## ట్రంప్ "ఉచితాలు".. భారత ఎన్నికల నుంచి పాఠాలు.?




అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కూడా భారతీయ ఎన్నికల నుంచి ప్రభావితమైనట్లు కనిపిస్తోంది. నవంబర్‌లో అమెరికాలో మిడ్ టర్మ్ ఎన్నికలు ముంచుకొస్తున్న సమయంలో సంచలన హామీ ఇచ్చారు. రిపబ్లికన్ పార్టీ హౌస్ ఆఫ్ రిప్రజెంటేటివ్స్, సెనేట్ రెండింటిపైనా నియంత్రణ కొనసాగించే అవకాశం ఇస్తే ప్రతీ వయోజన అమెరికన్ పౌరుడికి 5000 డాలర్ల డివిడెంట్ ఇస్తామని ప్రకటించారు. డల్లాస్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో ట్రంప్ ఈ హామీ ఇచ్చారు. అయితే, ఈ డబ్బును ఎలా చెల్లిస్తారు.? ఎక్కడి నుంచి ఇస్తారు? అనే దానిపై క్లారిటీ లేదు."ఉచితాల"తో పోల్చారు. మన దేశంలో ఎన్నికల్లో ఓటర్లను ఆకట్టుకోవడానికి మిక్సీలు, టీవీలు, ల్యాప్‌టాప్‌లు, స్కూటీలు ఇలా ఉచితాలను ప్రకటించడం చూస్తూనే ఉంటాం. తమిళనాడులో సంక్షేమ పథకాలతో ప్రారంభమైన ఈ సంస్కృతి అన్ని రాష్ట్రాలకు, అన్ని పార్టీలకు పాకింది. ఉచితాలు లేకుంటే గెలిచి అధికారంలోకి వచ్చే పరిస్థితి లేదంటే అతిశయోక్తి కాదు. ఇప్పుడు ట్రంప్ హామీ కూడా భారత రాజకీయ పార్టీలు ఇచ్చే ఉచిత హామీలాగే ఉంది. 2026 నవంబర్‌లో మిడ్‌టర్మ్ ఎన్నికల్లో గెలిస్తే ట్రంప్‌కు ఆ దేశ చట్టసభలపై నియంత్రణ ఉంటుంది. కాంగ్రెస్‌లోని రెండు సభల్లో నియంత్రణ కోల్పోతే రాజకీయంగా ఎదురుదెబ్బ తగిలే అవకాశం ఉంది. ఇప్పటికే, ట్రంప్ అప్రూవల్ రేటింగ్ యూఎస్‌లో నానాటికి పడిపోతోంది. ఇక ఇరాన్ యుద్ధం ట్రంప్ వ్యూహానికి బెడిసికొట్టింది. ఈ నేపథ్యంలో ఈ ఎన్నికలు కీలకంగా మారాయి. దీంతోనే తన పార్టీకి ఓటేస్తే 5000 డాలర్లు అంటూ కొత్త హామీని ముందుకు తీసుకువచ్చారు.

## టీడీపీ నేత హత్య కేసులో వైసీపీ నేత లొంగుబాటు




నెల్లూరు, సెప్టెంబర్ 10: టీడీపీ నేత బాలయ్య హత్య కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న వైసీపీ నాయకుడు కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి నాయుడుపేట జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో లొంగిపోయారు. ఈ కేసును విచారించిన న్యాయస్థానం.. ఆయనకు 14 రోజుల రిమాండ్ విధించింది. దీంతో పోలీసులు ఆయన్ను నెల్లూరు సెంట్రల్ జైలుకు తరలించారు. కాగా.. పెళ్లకూరు మండలం చిల్లకూరు ప్రాంతంలో ప్రభుత్వ భూములు, కాలువలను సత్యనారాయణ రెడ్డి ఆక్రమించారంటూ పలువురు టీడీపీ నేతలు అధికారులకు ఫిర్యాదు చేసినట్లు సమాచారం. దీనిపై రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు సంయుక్తంగా సర్వే నిర్వహించి.. కాలువ, పోరంబోకు భూమి ఆక్రమణకు గురైనట్లు తేల్చారు. అదే ప్రాంతంలో తన పొలానికి రోడ్డు వేసేందుకు యత్నించగా టీడీపీ నేతలు ప్రశ్నించారు. ఈ నేపథ్యంలో వారిపై రౌడీలు, వైసీపీ కార్యకర్తలతో సత్యనారాయణ రెడ్డి దాడికి దిగినట్టు తెలుస్తోంది.ఈ దాడిలో టీడీపీ నేత బాలయ్య ఛాతీపై పిడిగుద్దులతో విరుచుకుపడటంతో ఆయన తీవ్రంగా గాయపడి మృతిచెందారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు.. సత్యనారాయణ రెడ్డిని ప్రధాన నిందితుడిగా చేర్చారు. దీంతో న్యాయస్థానంలో లొంగిపోయిన సత్యనారాయణ రెడ్డికి కోర్టు రెండు వారాల పాటు రిమాండ్ విధించింది.

## చైనా పోర్టులో ఘోర ప్రమాదం.. 20 మంది మృతి



చైనా పోర్టులో కార్గో నౌకలో అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. ప్రమాదంలో నౌకలోని 20మంది స్పాట్ లోనే మరణించారు. ప్రమాదం జరిగిన నౌక లైబీరియా జెండాతో ఉన్న ఓషియన్ మెలోడీ నౌకగా గుర్తించారు. ఈ నౌకను మరమ్మత్తుల కోసం పోర్టులో నిలిపివేసినట్టు అధికారులు చెబుతున్నారు. ఉదయం 11.15 గంటల ప్రాంతంలో ఈ అగ్నిప్రమాదం జరిగినట్టు తెలిపారు. అగ్ని ప్రమాదానికి గల కారణాలు, మరణాలకు దారి తీసిన పరిస్థితులపై ఏజెన్సీ మొదట్లో వివరాలను వెల్లడించలేదు.మరోవైపు మరణాలపై కూడా ఇంకా పూర్తి వివరాలు వెల్లడించలేదు. బోటులో మరికొందరు చిక్కుకుపోయి ఉండవచ్చని, లేదా గల్లంతై ఉండవచ్చనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ప్రమాదంపై స్పందించిన చైనా అధ్యక్షుడు షీ జిన్ పింగ్ గల్లంతైన వారి కోసం తక్షణమే గాలించాలని నిందితులను కఠినంగా శిక్షించాలని ఆదేశించారు. ప్రస్తుతం ఘటనాస్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.

# గోదావరి పుష్కరాలకు విస్తృత స్థాయిలో ఏర్పాట్లు

## ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి వెల్లడి

## కందకుర్తి, యంచ పుష్కర ఘాట్ల వద్ద అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు





నిజామాబాద్ప్రతినిధి, సెప్టెంబర్ 10 (డీకే చాటింపు): గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల మౌలిక వసతులు, సౌకర్యాలు కల్పించేందుకు విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేపడుతున్నట్లు ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి తెలిపారు. వచ్చే ఏడాది జూన్, జూలై మాసాలలో జరిగే గోదావరి పుష్కరాల సందర్భంగా పుణ్య స్నానాల కోసం జిల్లాలోని వివిధ పుష్కర క్షేత్రాలకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున పుష్కర ఘాట్ల వద్ద సదుపాయాల కల్పన కోసం అవసరమైన అభివృద్ధి పనులు చేపడుతు న్నామని అన్నారు. త్రివేణి సంగమ ప్రాంతం అయిన రెంజల్ మండలం కందకుర్తి వద్ద, నవీపేట మండలం యంచ వద్ద గోదావరి పుష్కర ఘాట్ల నిర్మాణాలు, ఇతర అభివృద్ధి పనులకు గురువారం రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి, కలెక్టర్ భవేష్ మిశ్రా శంకుస్థాపనలు చేశారు. కందకుర్తి వద్ద నీటిపారుదల శాఖ ఆధ్వర్యంలో రూ.6.05 కోట్ల అంచనా వ్యయంతో పుష్కర ఘాట్ నిర్మాణానికి, పంచాయతీరాజ్ఆధ్వర్యంలో రూ.3.90 కోట్ల నిధులతో రోడ్ల నిర్మాణాలకు, దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో రూ. 5.00 కోట్లతో ఆలయ అభివృద్ధి పనులకు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి శంకుస్థాపనలు చేశారు. అదేవిధంగా యంచ వద్ద రూ. 2.15 కోట్ల నిధులతో పుష్కర ఘాట్, రూ. 70 లక్షలతో రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, గోదావరి పుష్కరాలను కుంభమేళా తరహాలో అట్టహాసంగా నిర్వహించాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నారని అన్నారు. ఒక్క కందకుర్తి పుష్కర క్షేత్రం వద్దనే అన్ని శాఖల పనులను కలుపుకుని సుమారు30 కోట్ల రూపాయలను వెచ్చిస్తున్నా మని వివరించారు. భక్తుల రాకపోకలు, పార్కింగ్, తాగునీరు, పారిశుద్ధ్యం, విద్యుత్, వైద్య సేవలు, దుస్తులు మార్చుకునే గదులు తదితర సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు. భక్తులకు అన్నిసదుపాయాలు అందుబాటులో ఉండేలా, సురక్షితమైన వాతావరణం కల్పించేలాచర్యలుతీసుకుంటు న్నామని తెలిపారు.కాగా, పనులను నాణ్యతా ప్రమాణాలతో, నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ భవేష్ మిశ్రా సంబంధిత అధికారులను ఆదేశించారు. పుష్కర ఘాట్ల పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు పుణ్య స్నానాల కోసం వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని సూచించారు. వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ పుష్కరాలను విజయవంతంగా నిర్వహించేందుకు సమగ్ర కార్యాచరణతో ముందుకెళ్లాలని అన్నారు. వీరి వెంట జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా,రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, బోధన్ ఆర్డీఓ విజయ కుమారి, తహసీల్దార్లు శ్రవణ్, వెంకట రమణ, ప్రజా ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు ఉన్నారు.

# అట్టహాసంగా సేన 11వ ఆవిర్భావదినోత్సవ వేడుకలు..కునుసోతు మురళీ నాయక్

## తండా డెవలప్మెంట్ బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్



హనుమకొండ సెప్టెంబర్ 09 (డీకే చాటింపు): కేంద్రంలో సేవలాల్సేవలాల్ సేన 11వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను హనుమకొండ జిల్లా అధ్యక్షతన కునుసోతు మురళి నాయక్ ఆధ్వర్యంలో హనుమకొండ మన వేదిక కన్వెన్షన్ హాల్లో అంగరంగ వైభవంగా బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా తొలుత సేవలాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షులు ప్రేమ్చంద్ నాయక్ సేవలాల్ సేన జెండాను ఆవిష్కరించా రు. అనంతరం ముఖ్య నాయకుల సమావేశంతో పాటు సేవలాల్ సేన ఆవిర్భావ దినోత్సవ వేడుకలను విద్యార్థులు, మేధావులు, కుల సంఘాల నాయకులు బంజారా జాతి సమాజ ప్రతినిధులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో గిరిజన జనాభా గణనీయంగా ఉన్నప్పటికీ గిరిజనులకు మంత్రి పదవి లేకపోవడం దురదృష్టకరమని అన్నారు. గిరిజన విద్యార్థులకు సంబంధించిన పెండింగ్ స్కాలర్షిప్‌లు, ఫీజు రీయింబర్స్మెంట్ను వెంటనే విడుదల చేయడంతో పాటు గిరిజనుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సేవలాల్ సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు తిరుపతి నాయక్ సేవాలాల్ సాంస్కృతిక సేన రాష్ట్ర అధ్యక్షులు ఎస్పీ నాయక్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు మురళి నాయక్, వరంగల్ జిల్లా అధ్యక్షులు మోహన్ నాయక్, వరంగల్ విద్యార్థి సంఘం అధ్యక్షులు సుమన్ నాయక్, యూనివర్సిటీ స్టూడెంట్ లీడర్, ఎమ్మెల్సీ అభ్యర్థి గుగులోత్ రాజు నాయక్, సేవలాల్ విద్యార్థి సేన రాష్ట్ర అధ్యక్షులు గుగులోత్ సంతోష్ నాయక్ రిటైర్డ్ ఆయుర్వేదిక్ డాక్టర్ చందు నాయక్, తెలంగాణ ఆకాంక్ష వేదిక నరోత్తపు సూరి, వియంసి కళాశాల చైర్మన్ రమేష్ నాయక్ మాజీ జెడ్పిటిసి. సత్యవతి బిక్షపతి నాయక్ భద్ర నాయక్ రాజు అఖిల్ కొనసోత్ ప్రవీణ్ నాయక్ తిరుపతి నాయక్ తదితరులు పాల్గొన్నారు

# ఎలినేనో దృష్ట్యా నీటి వనరులు వృధా కాకుండా నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలి

## అధికారులతో సమీక్షలో ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి



నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 10(డీకే చాటింపు): ఎల్ నినో ప్రభావంతో వర్షాభావం నెలకొని ఉన్న ప్రస్తుత తరుణంలో, అందుబాటులో ఉన్న నీటి వనరులు వృధా కాకుండా నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాలసముదాయంలో గురువారం కలెక్టర్ భవేష్ మిశ్రాతో కలిసి వివిధ శాఖల అధికారులతో ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి సమీక్ష జరిపారు. వివిధ జలాశయాలలోఅందుబాటులో ఉన్న నీటి నిల్వల గురించి ఇరిగేషన్ అధికారులను వివరాలు అడిగి తెలుసు కున్నారు. గత ఏడాదితో పోలిస్తే శ్రీరాంసాగర్ సహా ఇతర ప్రాజెక్టులలో అతి తక్కువ నీటి నిల్వలు మాత్రమే అందుబాటులో ఉన్నాయన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ఎక్కడ కూడా చుక్క నీరు సైతం వృధా కాకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. తాగునీటి అవసరాలకు నీటిని నిలువ ఉంచుతూ, పంటలను కాపాడేందుకు వీలుగా రెండు తడుల వరకు సాగు నీటిని విడుదల చేయాలని నిర్ణయించడం జరిగిందన్నారు. నిజాంసాగర్, శ్రీరాంసాగర్ జలాలు చివరి ఆయకట్టు వరకు చేరేలా గట్టి నిఘా ఉంచాలని, నెల రోజుల పాటు క్షేత్రస్థాయిలో సందర్శిస్తూ నీటి నిల్వలు వృధా కాకుండా చూడాలని సూచించారు. ఈ విషయంలో ఎవరైనా నిర్లక్ష్యానికి తావిస్తే కఠిన చర్యలు తీసుకుంటా మని అన్నారు. రైతుల ప్రయోజనాలతో ముడిపడి ఉన్న అంశాలలో ఎంత మాత్రం రాజీ పడబోమని, నీటి వృధా జరిగి పంటలు ఎండితే సంబంధిత అధికారు లను బాధ్యులుగా పరిగణిస్తా మని తేల్చి చెప్పారు.

నీటి వృధాను నిలువరించేందుకు అవసరమైన చోట కాలువలు, తూముల మరమ్మతులు వంటి పనులు యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని, ఈ పనులకు కావాల్సిన నిధులను సమకూరుస్తామని ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి స్పష్టం చేశారు. కాగా,వ్యవసాయఅధికారులు క్షేత్రస్థాయిలో ఉంటూ రైతులకు అవసరమైన సలహాలు, సూచనలు అందించాలని అన్నారు. ఖరీఫ్ పంట సేకరణకు ఇబ్బందులు లేకుండా ఉండేందుకు వీలుగా గోడౌన్ లలో నిలువ ఉన్న బియ్యం నిల్వలను నిర్దేశిత ప్రాంతాలకు వేగంగా తరలించాలని సూచించారు.

ప్రభుత్వ విద్యా సంస్థలలో చదువుకుంటున్న బాల బాలికలకు ఏకరూప దుస్తులను త్వరితగతిన అందించాలని సూచించారు. విద్యార్థిని, విద్యార్థుల కొలతలకు అనుగుణంగా నాణ్యతతో యూనిఫాంలు కుట్టి అందించేలా స్వయం సహాయక సంఘాలకు బాధ్యతను అప్పగించడం జరిగిందని, వారు సకాలంలో దుస్తులు కుట్టి ఇచ్చేలా చూడాలన్నారు. సమీక్షా సమావేశంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, జిల్లా రెవెన్యూ అధికారిణి గీత, జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, డీఆర్డీఓ సాయన్న, పౌర సరఫరాల శాఖ అధికారి అరవింద్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అద్విక్ అండగా బీజేపీ – పెండింగ్ ఆసుపత్రి బిల్లులు వెంటనే చెల్లించాలి: సామ రంగారెడ్డి



ఎల్బీనగర్,సెప్టెంబర్ 10 (డీకే చాటింపు): ఎల్బీనగర్ నియోజకవర్గం పరిధిలోని హస్తినాపురం డివిజన్లో మే 11న కుక్కల దాడిలో తీవ్రంగా గాయపడిన చిన్నారి అద్విక్ ప్రస్తుతం ఎల్బీనగర్లోని కామినేని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. చిన్నారి వైద్య చికిత్సకు సంబంధించిన ఆసుపత్రి బిల్లు ఇప్పటికే సుమారు ?16 లక్షలకు చేరుకుంది. ఘటన జరిగిన సమయంలో ప్రభుత్వ అధికారులు స్పందించి, చిన్నారి అద్విక్కు అయ్యే పూర్తి వైద్య ఖర్చును ప్రభుత్వమే భరిస్తుందని బాధిత కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చారు. అయితే పెండింగ్లో ఉన్న నిధులు విడుదల కాకపోవడంతో ఆసుపత్రి బిల్లులు చెల్లించాలని కుటుంబ సభ్యులపై ఒత్తిడి పెరగడంతో పాటు, చిన్నారికి అవసరమైన తదుపరి వైద్య చికిత్స కొనసాగించడంలో ఇబ్బందులు ఏర్పడ్డాయి. ఈ నేపథ్యంలో బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని, ప్రభుత్వం ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ కార్యాలయం వద్ద బైఠాయించి నిరసన కార్యక్రమం నిర్వహించారు. బీజేపీ ఎల్బీనగర్ నియోజకవర్గ ఇంచార్జ్ సామ రంగారెడ్డి గారి ఆధ్వర్యంలో జరిగిన ఈ నిరసన కార్యక్రమంలో బైరామల్ గూడ డివిజన్ అధ్యక్షులు ఎరుకల మల్లేష్ గౌడ్ పాల్గొని బాధిత కుటుంబానికి అండగా నిలిచారు. ఈ సందర్భంగా సామ రంగారెడ్డి గారు మాట్లాడుతూ, చిన్నారి అద్విక్కు ఇంకా వైద్య చికిత్స అవసరం ఉందని, ఆసుపత్రి బిల్లుల కారణంగా బాధిత కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటోందని అన్నారు. ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీ మేరకు పెండింగ్లో ఉన్న చికిత్సా నిధులను వెంటనే విడుదల చేయడంతో పాటు, ఇకపై అద్విక్కు అవసరమయ్యే పూర్తి వైద్య చికిత్సకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఎరుకల మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ, బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు భారతీయ జనతా పార్టీ అండగా ఉంటుందని, అధికారులు తక్షణమే స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరారు. బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసనకు స్పందించిన జోనల్ కమిషనర్, సంబంధిత డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ గారిని ఆదేశించారు. దీంతో డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ గారు వెంటనే ఆసుపత్రి యాజమాన్యంతో మాట్లాడి, వారం రోజుల్లో పెండింగ్లో ఉన్న ఆసుపత్రి బిల్లును చెల్లిస్తామని, అలాగే ఇకపై చిన్నారి అద్విక్కు అవసరమయ్యే ఎటువంటి వైద్య చికిత్సకైనా ప్రభుత్వమే బాధ్యత వహిస్తుందని హామీ ఇచ్చారు. అధికారుల హామీతో బాధిత కుటుంబ సభ్యులు ఆందోళన విరమించారు. సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం దిశగా కృషి చేసిన భారతీయ జనతా పార్టీ నాయకులకు బాధిత కుటుంబ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, జిల్లా నాయకులు, డివిజన్ అధ్యక్షులు, డివిజన్ నాయకులు, సీనియర్ నాయకులు, మహిళా నాయకులు, బీజేపీ కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# “హరిదా”అంతర్జాతీయ తెలంగాణ కథల పోటీలు

నిజామాబాద్ ప్రతినిధి సెప్టెంబర్10(డికె చాటింపు): హరిదా రచయితల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ‘సరస్వతీరాజ్–హరిదా అంతర్జాతీయ ఉత్తమ తెలంగాణ కథా పురస్కారం – 2026’ పోటీల వివరాలను వెల్లడించారు.హరిదా రచయితల సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ భాష, సంస్కృతుల వైభవాన్ని భవిష్యత్ తరాలకు అందించే ఉద్దేశంతోనే అంతర్జాతీయ స్థాయి కథల పోటీలను నిర్వహిస్తున్నామని, ప్రపంచవ్యాప్తంగా తెలంగాణ భాషలో కథలు రాసే రచయితలందరూ ఇందులో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. తెలంగాణ భాష సొబగులను, గ్రామీణ జీవన సౌందర్యాన్ని కథల రూపంలో వెలికితీయడానికి నిర్వహిస్తున్న కథల పోటీల నిబంధనలను వివరిస్తూ... తెలంగాణ ఆత్మ, జీవితం, సంస్కృతి, భాష, జీవన విధాన వైభవాన్ని చాటిచెప్పే ఏదైనా అంశాన్ని ఇతివృత్తంగా తీసుకుని కథను తెలంగాణ భాషలోనే రాయాలని నిర్వాహకులు తెలిపారు. కథలో తెలంగాణతనం తప్పనిసరిగా ప్రతిబింబించాలని, ఎక్కడా ప్రచురితం కాని, సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేయని, ఇతర పోటీలకు పంపని సరికొత్త కథలను మాత్రమే పంపాలని స్పష్టం చేశారు. రచన అనువాదం, అనుకరణ లేదా అనుసరణ కాకూడదని పేర్కొన్నారు. కథలను అక్షర దోషాలు లేకుండా యూనికోడ్ (ఖఅఅఫశీఎవ) 14 సైజు ఫాంట్లో టైప్ చేసి, ఏ4 సైజులో గరిష్ఠంగా ఎనిమిది పేజీలకు మించకుండా పంపాలని సూచించారు. కథ రాసిన పేజీలపై రచయిత పేరు రాయకూడదని, నిబంధనలను అంగీకరిస్తూ విడిగా జతచేసే హామీపత్రంపై మాత్రమే రచయిత పేరు, చిరునామా, ఫోన్ నంబరు, ఈ-మెయిల్ ఐడీ వివరాలను పొందుపరచాలని తెలిపారు.

విజేతల ఎంపికలో న్యాయనిర్ణేతలదే తుది నిర్ణయమని పేర్కొన్నారు. పోటీల్లో మొదటి ఉత్తమ కథకు రూ. 10,000/- నగదు పురస్కారం, తర్వాతి తొమ్మిది ఉత్తమ కథలకు ఒక్కొక్కరికి రూ. 1,000/- నగదు పురస్కారంతో పాటు సముచిత సత్కారం ఉంటుందని వెల్లడించారు. ఈ పురస్కారాలను 2026 డిసెంబర్ 4వ తేదీన నిజామాబాద్లోని నవ్యభారతి గ్లోబల్ స్కూల్లో జరిగే హరిదా రచయితల సంఘం మహాసభలో ప్రదానం చేయనున్నట్లు తెలిపారు. అర్హత, ఆసక్తి ఉన్న కథా రచయితలు తమ కథను, హామీపత్రాన్ని 2026 అక్టోబర్ 30వ తేదీ లోపు ష్ఠుతీఱఅఋఋయితీఋంఎస్త్రఅతీఋయఎస్త్రఋఅశ్రీ.ఎశీఎ ఈ-మెయిల్ ఐడీకి పంపాలని కోరారు. ఇతర వివరాల కోసం 90300 33331 నంబరును సంప్రదించవచ్చని తెలిపారు.

# మాజీ కౌన్సిలర్ నెల్లి రమేష్ 76లక్షలు తీసుకోని ఇల్లు కట్టిస్తానని మోసం చేశారు

## విశ్రాంత విద్యుత్ ఉద్యోగి బూసి రాజన్న దంపతులు....



బెల్లంపల్లి(డీకే చాటింపు) పట్టణంలోని 12వ వార్డు కాల్ టెక్స్ లో సామాజిక వర్గానికి చెందిన తమ కు ఇల్లు కట్టిస్థా నని చెప్పి తమవద్ద రూ.,76 లక్షలు తీసుకొని మోసం చేసిన 12 వ వార్డు మాజీ కౌన్సిలర్ భర్త కాంగ్రెస్ పార్టీ నేత నెల్లి రమేష్ పై పోలీస్ అధికారులు కఠిన చర్యలు తీసుకొని న్యాయం చేయాలని బాధ్యత కుటుంబం పోలీసు అధికారులను వేడుకున్నారు. ఈ మేరకు బుధవారం బెల్లంపల్లి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బాధిత కుటుంబీకులు రిటైర్డ్ ఎలక్ట్రికల్ సూపర్వైజర్ బూసి రాజన్న, అతని భార్య బూసి కృప, కొడుకు బూసి ప్రవీణ్ లు తవగోడుచెప్పుకున్నారు..2019,2020 సంవత్సరం లో బెల్లంపల్లి పట్టణం లో ఎలక్ట్రికల్ సూపర్వైజర్ గా విధులు నిర్వహించి న సమయంలో నెల్లి రమేష్ మొత్తం 76 లక్షల రూపాయలు తీసుకున్నడని వారు తెలిపారు. డబ్బుల్లో కేవలం 20 నుంచి 23 లక్షల రూపాయల తో నామమాత్రపు ఇల్లు నిర్మించి వదిలి పెట్టాడన్నారు. మిగతా రూ ,,53 లక్షలు డబ్బులు ఇవ్వాలని తమకు ఇంటికి సంబంధించిన లెక్కలు చూపించాలని రమేష్ అనేక సార్లు అడుగుతున్నా ఆయన పట్టించుకోవడం లేదన్నారు. ఇంటికి వెళ్లి అడిగితే మాల లంజా కొడుకుల్లారా మీ అంతు చూస్తా ఎక్కువ మాట్లాడితే చంపేస్తా నాకు ఎమ్మెల్యే అన్నదండలు ఉన్నాయి, మీరు నన్ను ఏం చేయలేరు అంటూ రమేష్ తమను బెదిరింపులకు గురి చేస్తున్నారని వారు ఆరోపించారు. విద్యుత్ శాఖలో పనిచేస్తూ గత కొద్ది సంవత్సరాల క్రితం పదవీ విరమణ పొందిన సమయం లో వచ్చిన డబ్బులను ఇంటి నిర్మాణం కొరకు రమేష్ ను నమ్మి రూ.,76 లక్షలు ఇచ్చినట్లు రాజన్న స్పష్టం చేశారు. అంతే కాకుండా ఇంటి నిర్మాణం కొరకు బ్యాంక్ లో లోన్ ఇస్తా నని చెప్పి కూడా బ్యాంకులోన్ అప్లై చేయించి ఆ తర్వాత వచ్చిన రూ., 20 లక్షలు కూడా నెల్లి రమేష్ తీసుకున్నట్లు వారు పేర్కొన్నారు. తమకు సంబంధించిన బ్యాంకు పాస్ పుస్తకం తోపాటు పాన్ కార్డు ఏటీఎం కార్డు లు తనవద్ద పెట్టున్నాడని వారు వివరించారు, కాకుండాఎలాంటి మ్యాటర్ లేకుండాకాలి బాండ్ పేపర్ పై, బ్యాంక్ కు కాళి చెక్కుల పై సంతకాలు చేయించుకుని వాటి ని కూడా తీసుకున్నాడని వారు వెల్లడించారు. డబ్బులు తమకు ఇవ్వాలని ఎన్నిసార్లు అడిగినా రమేష్ ఏడు ఏళ్లుగా పట్టించుకోవడం లేదన్నారు. డబ్బులు అడిగితే తమను కులం పేరుతో దూషిస్తూ ఇష్టం వచ్చినట్లుగారమేష్ బెదిరింపులకు గురి చేస్తున్నాడని వారు ఆవేదన వ్యక్తం చేశారు.రమేష్ తనకు ఇవ్వాల్సిన డబ్బులు ఇవ్వకుండా తప్పించుకు తిరుగుతున్నాడని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై గత నెలలో బెల్లంపల్లి టూ టౌన్ ఎస్సై కి బెల్లంపల్లి ఏ సీ పీ కి నెల్లి రమేష్ పై ఫిర్యాదు చేసినా అధికారులు తమకు ఎలాంటి న్యాయం చేయాలేదన్నారు. నెల్లి రమేష్ పై ఇప్పటికీ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయకుండా పోలీసు అధికారులుజాప్యంచేస్తున్నారని వారు ఆరోపించారు. ఇప్పటికైనా పోలీసు అధికారులు వెంటనే స్పందించి రమేష్ నుంచి తమకు రావాల్సిన డబ్బులు ఇప్పించి తగు న్యాయం చేయాలని వారు వేడుకున్నారు.

# శ్రీ విరాట్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవానికి కౌలే జగన్నాథంకు ఆహ్వానం

హైదరాబాద్, సెప్టెంబర్ 10 (డీకే చాటింపు) ది అఖిల భారతీయ విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కౌలే జగన్నాథ కు రంగారెడ్డి జిల్లా విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో శ్రీ విరాట్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవానికి నన్ను ఆహ్వానించినందుకు వారికి నా యొక్క ధన్యవాదాలు తెలియజేశాను ఈ కార్యక్రమము శ్రీ విరాట్ విశ్వకర్మ దేవాలయం శాంతినగర్ కాటేదాన్ రాజేంద్రనగర్ మండల్ రంగారెడ్డి జిల్లా ఈనెల 17వ తారీకు గురువారం రోజున ఉదయం 7 గంటల నుండి జరుపబడును దేవాలయ కమిటీ వ్యవస్థాపకులు పులిగిల్ల శ్రీనివాస చారి బ్రహ్మశ్రీ మాధవచారి పులిగుళ్ల జ్ఞానేశ్వర్ చారి శ్రీ మారోజు నాగేంద్ర చారి శ్రీ రాంపల్లి రవీంద్ర చారి పులిగిల్ల రమేష్ చారి శ్రీ నా రోజు రాజేంద్ర చారి శ్రీ వడ్ల ఆంజనేయులు చారి యజ్ఞ కమిటీ అధ్యక్షులు డాక్టర్ వెంకటస్వామి చారి ప్రధాన కార్యదర్శి వైనోజు మహేష్ చారి కార్యనిర్వాహణ అధ్యక్షులు పసునూరి చండీశ్వర చారి కోశాధికారి కొత్తోజు సంతోషారి దేవాలయ కమిటీ సిహెచ్ జగన్మోహన చారి వీరందరూ పాల్గొన్నారు జై విశ్వకర్మ



డీకే సారథ్యంలో చాటింపు
తెలంగాణ దిన పత్రిక
శుక్రవారం, సెప్టెంబర్,11, 2026

# ట్రంప్..తిరోగమనం

ఏదిఏమైనప్పటికీ తమ దేశం నుంచి అధిక సుంకాలను వసూలు చేస్తున్న ప్రపంచ దేశాల నుంచి అదే స్థాయిలో టారిఫ్‌లను వసూలు చేస్తామని ప్రగల్భాలు పలికిన అమెరికా అధ్యక్షుడు ఇప్పుడు మడమ తిప్పుతున్నారు. ట్రంప్ టారిఫ్‌లు కేవలం ఆర్థిక సమస్యలతోనే కాకుండా, అంతర్జాతీయ సంబంధాలపై కూడా ప్రతికూల ప్రభావం చూపుతున్నాయి. కెనడా, మెక్సికో, యూరోపియన్ యూనియన్ వంటి సన్నిహిత మిత్ర దేశాలు కూడా ఈసుంకాల బారిన పడ్డాయి. ఈ దేశాలు ట్రంప్ చర్యలకు ప్రతీకార చర్యలుగా అమెరికన్ ఉత్పత్తులపై సుంకాలు విధించే అవకాశం ఉందని ఆర్థిక నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ పరిస్థితి వాణిజ్య యుద్ధాలకు దారితీసి, ప్రపంచ ఆర్థిక వ్యవస్థను మరింత బలహీనపరిచే ప్రమాదం ఉందని అంటున్నారు తొలుత ప్రపంచ వ్యాప్తంగా ఏప్రిల్ 10 నుంచి అమల్లోకి రావాల్సిన ప్రతీకార సుంకాల ఆదేశాలను 90 రోజుల పాటు నిలిపివేశారు. ఆ వెంటనే టారిఫ్‌ల నుంచి 20 సెక్టార్ల ఉత్పత్తులకు మినహాయింపు కల్పించారు. ట్రంప్ తీసుకున్న ఈ నిర్ణయాలను గమనిస్తే విషయం ఇట్టే అర్థమవుతున్నది వాస్తవానికి ఇతర దేశాల నుంచి అమెరికాకు దిగుమతి అవుతున్న వస్తువులపై భారీ టారిఫ్‌లను విధించడం వల్ల తమ దేశంలో స్వదేశీ వస్తువుల కొనుగోళ్లు పుంజుకుంటాయని ట్రంప్ భావించారు. అలాగే, అమెరికాలో ఇబ్బడిముబ్బడిగా పరిశ్రమలు పుట్టుకొచ్చి, తమ పౌరులకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయనేది ట్రంప్ ఆలోచన. అందుకే ముందూవెనకా ఆలోచించకుండా ప్రపంచ దేశాలపై ప్రతీకార సుంకాలను ప్రకటించేశారు. ఈ క్రమంలోనే చైనాపైనా టారిఫ్‌లు వేశారు. ట్రంప్ దెబ్బకు ఇతర దేశాలన్నీ కాళ్లబేరానికి వస్తే, చైనా మాత్రం అమెరికా అధ్యక్షుడికి దీటుగా బదులిస్తూ రావడం, దీంతో ఆ దేశంపై అమెరికా మరింత పెద్ద మొత్తంలో సుంకాలు ప్రకటిస్తూ రావడం చకచకా జరిగిపోయాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన 'అమెరికా ఫస్ట్ విధానంతో అనేకదేశాల నుంచి దిగుమతి అయ్యే వస్తువులపై భారీ సుంకాలు(టారిఫ్‌లు) విధిస్తూ ప్రపంచ ఆర్థిక వ్యవస్థను కలవరపెడుతున్నారు. ఈ చర్యలు అమెరికన్ ఉద్యోగాలను, స్థానిక పరిశ్రమలను కాపాడతాయని ట్రంప్ వాదిస్తున్నప్పటికీ, ఇవి గ్లోబలైజేషన్ యుగానికి ముగింపు పలుకుతున్నాయని పలు దేశాల నాయకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ టారిఫ్‌లు అంతర్జాతీయ వాణిజ్యంపై తీవ్ర ప్రభావం చూపుతూ, దేశాలను స్థానిక ఉత్పత్తులపై ఆధారపడేలా మార్చుతున్నాయి. 1991లో సోవియట్ యూనియన్ పతనం తర్వాత ప్రారంభమైన గ్లోబలైజేషన్ యుగం ఇప్పుడు ముగిసినట్లేనని బ్రిటన్ ప్రధానమంత్రి కీర్ స్టార్మర్ అభిప్రాయపడ్డారు. ట్రంప్ విధించిన టారిఫ్‌లు అనేక దేశాలను తమ దేశీయ ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచుకోవడానికి దారితీస్తున్నాయని ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలో, అమెరికా కూడా తన స్థానిక వనరులపై ఆధారపడే అవసరం ఏర్పడుతుందని ఆర్థిక నిపుణులు అంచనా వేస్తున్నారు. చైనా, భారత్, యూరోపియన్ యూనియన్ వంటి దేశాలు ఈ టారిఫ్‌లను ఎదుర్కొనేందుకు తమ ఆర్థిక విధానాలను సవరించుకుంటున్నాయి.ట్రంప్ తన టారిఫ్ విధానాన్ని సమర్థిస్తూ, అమెరికన్ పౌరులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలను కాపాడటమే తన లక్ష్యమని పేర్కొన్నారు. విదేశీ దిగుమతులపై అధిక సుంకాలు విధించడం ద్వారా స్థానిక తయారీ రంగాన్ని ప్రోత్సహించాలని, విదేశీ ఉత్పత్తుల ఆధిపత్యాన్ని తగ్గించాలని ఆయన భావిస్తున్నారు. అయితే, ఈ చర్యలు అమెరికన్ వినియోగదారులకు వస్తువుల ధరల పెరుగుదలకు దారితీస్తాయని, అంతర్జాతీయ వాణిజ్య సంబంధాలను దెబ్బతీస్తాయని విమర్శకులు హెచ్చరిస్తున్నారు. ఉదాహరణకు, చైనా నుంచి దిగుమతి అయ్యే ఎలక్ట్రానిక్స్, ఆటోమొబైల్ విడిభాగాలపై విధించిన సుంకాలు అమెరికన్ కంపెనీల ఉత్పత్తి ఖర్చులను పెంచుతున్నాయి.రెండు దేశాల మధ్య జరిగిన సుంకాల యుద్ధం పర్యవసానంగా ప్రపంచ వ్యాప్తంగా స్టాక్ మార్కెట్లు కుప్పకూలాయి. అమెరికా మార్కెట్లపైనా ఈ ప్రభావం కనిపించింది.అంతర్జాతీయంగా నెలకొన్న ఈ గందరగోళ పరిస్థితుల వల్ల మదుపరుల కోట్లాది సంపద ఆవిరైపోయింది. అమెరికాలో ద్రవ్యోల్బణం పెరగడంతోపాటు ఆర్థికమాంద్యం ఛాయలు కనిపించాయి. ట్రంప్ వైఖరిపై ఆయన మద్దతుదారులే బహిరంగంగా పెదవి విరిచారు. దీనికి యావత్ ప్రపంచం సాక్ష్యంగా నిలిచింది.


## విలేకరులు కావలెను

రాజకీయ సంచలనాలకు ప్రతీకగా నిలిచిన

డీకే సారథ్యంలో చాటింపు
తెలంగాణ దినపత్రిక

డీకే సారధ్యంలో చాటింపు దినపత్రికలో పనిచేయడానికి తెలంగాణాలోని అన్ని జిల్లా, నియోజకవర్గ, మండల కేంద్రాల్లో పనిచేయడానికి ఆసక్తి, అనుభవం గల విలేకరులు కావలెను.

సంప్రదించండి:
సెల్ : 9603754136 - 7386287837


# ఆల్ప్రాజోలం అక్రమ రవాణా

## ద్వారా సంపాదించిన 3.02 కోట్లాది రూపాయల విలువైన ఆస్తులపై జప్తు చర్యలు

## అంతర్రాష్ట్ర డ్రగ్ అక్రమ సరఫరా నెట్‌వర్క్‌పై పకడ్బందీ దర్యాప్తు: పోలీస్ కమీషనర్ వెల్లడి



నిజామాబాద్ ప్రతినిధి సెప్టెంబర్10(డీకే చాటింపు): నిజామాబాద్ పోలీస్ కమీషనరేట్ పరిధిలో ఆల్ప్రాజోలం వంటి మత్తు పదార్థాల అక్రమ తయారీ , రవాణా , సరఫరా మరియు విక్రయాలకు పాల్పడుతున్న వ్యక్తులపై పోలీస్ శాఖ కఠిన చర్యలు చేపడుతోందనీ నిజామాబాద్ పోలీస్ కమీషనర్ శ్రీ పి. సాయి చైతన్య తెలిపారు. నిజామాబాద్ ఏసీపీ బి. ప్రకాష్ పర్యవేక్షణలో , నిజామాబాద్ రూరల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ సి.హెచ్. శ్రీనివాస్ మరియు నిజామాబాదు ఈగల్ టీమ్ ఆధ్వర్యంలో చేపట్టిన దర్యాప్తులో అంతర్రాష్ట్ర ఆల్ప్రాజోలం అక్రమ సరఫరా నెట్‌వర్క్‌ను పోలీసులు ఛేదించారని ,నిజామాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆల్ప్రాజోలం అక్రమ సరఫరాకు పాల్పడుతున్న ఐదుగురు అంతర్రాష్ట్ర డ్రగ్ స్మగ్లర్లపై జతీ.చీశీ.127/2025గా చీఇూూ ూచ్‌లోని సంబంధిత సెక్షన్ల కింద కేసు నమోదు చేసి , వారిలో నలుగురిని అరెస్ట్ చేసి జైలుకు తరలించా మని వివరించారు. వారి వద్ద నుండి సుమారు 1.087 కిలో గ్రామ్స్ ఆల్ఫ్రోజోలం , దాని విలువ సుమారు రూ.4.50 లక్షలు, ఱ20 కారు (ూ 18 ఎ 4755 ), మారుతి కారు ( ూ 08 జు+ 2753 ), 5 మొబైల్ ఫోన్లు మరియు రూ.3.50 లక్షల నగదు స్వాధీనం చేసుకున్నామణి తెలిపారు.

రాజస్థాన్ నుంచి ఆల్ప్రాజోలం అక్రమ రవాణా

కేసు దర్యాప్తులో భాగంగా నిందితులను విచారించగా ఆల్ప్రాజోలం అక్రమ సరఫరాకు సంబంధించిన కీలక సమాచారం వెలుగులోకి వచ్చింది. వారి విచారణ మరియు ఇతర ఆధారాల ఆధారంగా ఆల్ప్రాజోలం మాదకద్రవ్యాన్ని రాజస్థాన్ రాష్ట్రం నుండి మహారాష్ట్ర మీదుగా అక్రమంగా సరఫరా చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. అక్కడి నుండి చిన్న మొత్తాలలో వివిధ మార్గాల ద్వారా ఆల్ప్రాజోలంను నిజామాబాద్ మరియు నిర్మల్ ప్రాంతాలకు అక్రమంగా తరలించి , స్థానికంగా మాదకద్రవ్యానికి డిమాండ్ ఉన్న వ్యక్తులకు సుమారు కిలోకు రూ.4 లక్షల నుండి రూ.5 లక్షల వరకు విక్రయిస్తున్నట్లు దర్యాప్తులో వెల్లడైంది. ఈ అక్రమ మాదకద్రవ్యాల వ్యాపారం ద్వారా నిందితులు భారీ మొత్తంలో అక్రమంగా నగదు సంపాదించినట్లు గుర్తించారు. ఆ నగదుతో కార్లు, వ్యవసాయ భూములు, ఇంటి స్థలాలు, నివాస గృహాలు కొనుగోలు చేయడంతో పాటు, బ్యాంకు ఖాతాల్లో నగదు నిల్వలు మరియు డిపాజిట్లు చేసినట్లు దర్యాప్తులో వెల్లడైంది.

**అక్రమంగా సంపాదించిన ఆస్తుల గుర్తింపు, జప్తు**

డ్రగ్స్ డబ్బుతో కూడగట్టిన రూ: 3.02 కోట్ల ఆస్తులపై జాప్తు చర్యలు మాదక ద్రవ్యాల అక్రమ రవాణాలో నిందితులను అరెస్ట్ చేయడంతో పాటు , వారు డ్రగ్స్ అక్రమ వ్యాపారం ద్వారా సంపాదించిన ఆస్తులను గుర్తించి , చట్టప్రకారం జప్తు /అటాచ్‌మెంట్ చర్యలు చేపట్టడంపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించా రన్నారు. ఈ క్రమంలో నిజామాబాద్ , నిర్మల్ మరియు మహబూబ్‌నగర్ జిల్లాల్లోని సంబంధిత సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాలు , తహశీల్దార్ కార్యాలయాలను సంప్రదించి నిందితులు మరియు వారి కుటుంబ సభ్యులకు సంబంధించిన స్థిర , చర ఆస్తుల వివరాలను సేకరించారు.దర్యాప్తులో ూ1 గంధం శ్రీనివాస్ గౌడ్ మరియు వారి కుటుంబ సభ్యులు , ూ2 బొట్ల కాటమయ్య గౌడ్ ఆల్ప్రాజోలం అక్రమ విక్రయాల ద్వారా సంపాదించినట్లు అనుమానిస్తున్నఆస్తులనుగుర్తించారు. గుర్తించిన ఆస్తులపై సంబంధిత కాంపిటీంట్ అథారిటీ , చేనై వారి ద్వారా ఎన్.డి.పి.ఎస్ యాక్ట్ సెక్షన్ 68ఎఫ్ (2) కింద జప్తు/అటాచ్‌మెంట్ చర్యలకు ఆదేశాలు జారీ అయ్యాయని తెలిపారు.

జప్తు/అటాచ్‌మెంట్ చేసిన ఆస్తుల వివరాలు

1) 4.20 ఎకరాల వ్యవసాయ భూమి
2) 667 చదరపు గజాల ఖాళీ స్థలాలు
3) 2 నాలుగు చక్రాలవాహనాలు
4) 1 ద్విచక్ర వాహనం
5) బ్యాంకు ఖాతాల్లో ఉన్న సుమారు రూ.5 లక్షల నగదు

నిందితులు అక్రమంగా సంపాదించిన ఆస్తులను గుర్తించి , సంబంధిత అధికారుల ద్వారా జప్తు / అటాచ్‌మెంట్ చర్యలు చేపట్టేందుకు సుమారు ఒక సంవత్సరం పాటు నిరంతర దర్యాప్తు మరియు న్యాయపరమైన ప్రక్రియ కొనసాగిందనీ వివరించారు. ఈ కేసు చెదించడంలో కృషిచేసిన పోలీస్ టీం ను కమిషనర్ అభినందించారు.

# సాయి నగర్‌లో మట్టి గణపతి విగ్రహాల పంపిణీ

## సర్ నోటీసులపై ఓటర్లకు అవగాహన - తాజా మాజీ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్





ఎల్బీనగర్, సెప్టెంబర్ 10 (డీకే చాటింపు): నాగోల్ డివిజన్ పరిధిలోని శ్రీ సాయి నగర్ వార్డ్ ఆఫీసులో ఈరోజు పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ మట్టి గణపతి విగ్రహాల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. వినాయక చవితి సందర్భంగా ప్రజలు మట్టి గణపతి విగ్రహాలను ప్రతిష్ఠించి పూజలు నిర్వహించడం ద్వారా పర్యావరణాన్ని కాపాడాలని ఈ సందర్భంగా నాయకులు, కాలనీవాసులకు సూచించారు.ఈ కార్యక్రమంలో నాగోల్ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్ పాల్గొని కాలనీవాసులకు మట్టి గణపతి విగ్రహాలను అందజేశారు. పర్యావరణానికి హాని కలిగించే రసాయనాలు, ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలకు బదులుగా మట్టి విగ్రహాలను వినియోగించడం ద్వారా నీటి కాలుష్యాన్ని నివారించవచ్చని ఆమె పేర్కొన్నారు.

అనంతరం శ్రీ సాయి నగర్ వార్డ్ ఆఫీసులో ూ×= (స్పెషల్ ఇంటెన్సివ్ రెవిషన్)కు సంబంధించి ఓటర్లకు వచ్చిన నోటీసులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. నోటీసులు ఎందుకు వచ్చాయి, వాటిలో పేర్కొన్న వివరాలను ఎలా పరిశీలించాలి,

ఓటు హక్కుకు సంబంధించిన వివరాలను ఎలా సరిచూసుకోవాలి అనే అంశాలపై ఓటర్లకు చింతల అరుణ సురేందర్ యాదవ్ వివరించారు.ప్రతి అర్హత కలిగిన పౌరుడి ఓటు హక్కు రక్షించబడేలా ప్రతి ఒక్కరూ తమకు సంబంధించిన ఓటరు వివరాలను తప్పనిసరిగా పరిశీలించుకోవాలని, సర్ ప్రక్రియలో ఎలాంటి సందేహాలు ఉన్నా సంబంధిత బీఎల్ వో ల సహకారంతో వాటిని నివృత్తి చేసుకోవాలని సూచించారు. అర్హులైన ఒక్క ఓటరు కూడా జాబితా నుంచి తప్పిపోకుండా ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో జిఎస్ఐ × డివిజన్ బీజేపీ అధ్యక్షులు ఎర్ర వినోద్ రెడ్డి , బీజేపీ సీనియర్ నాయకులు, పంగ శ్యామ్ కుమార్ బద్దం బాలకృష్ణ గౌడ్ కాలనీవాసులు, డి ఇ సందీప్ , జవాన్ దర్శన్ , ూఖీూ సురేష్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు

# అణగారిన వర్గాల కోసం పోరాడిన దీరవనిత ఐలమ్మ : సిపిఎం



జనగామ / పాలకుర్తి సెప్టెంబర్ 10 జిల్లా ప్రతినిధి: దొరల దౌర్జన్యాలకు వెట్టి చాకిరి కి వ్యతిరేకంగా పేద రైతులు భూమి కోసం అణగారిన వర్గాల హక్కుల కోసం ధైర్యంగా పోరాడిన దీరవనిత ఐలమ్మ అని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న, మండల కార్యదర్శి మాచర్ల సారయ్య అన్నారు. గురువారం జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో ఐలమ్మ 41 వ వర్ధంతిని పురస్కరించుకొని సిపిఎం, సిఐటియు ఆధ్వర్యంలో ఐలమ్మ కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో వీరనారి ఐలమ్మ చేసిన ధైర్య సాహసాలు భూస్వామ్య దోపిడీకి వ్యతిరేకంగా ఆమె సాగించిన పోరాటం నేటి యువతకు స్ఫూర్తిదాయకం అని,నిజాం రజాకార్లు దేశముకులకు ఎదురు నిలిచి ఎర్రజెండా నాయకత్వం తెలంగాణ రైతంగ పోరాటానికి నిప్పురవ్వల మారిందని,గ్రామాలలో గ్రామ స్వరాజ్యాలు ఏర్పాటు చేసి రైతాంగ ఉద్యమ స్ఫూర్తితో 4 వేల ఎకరాలు భూమి పేదలకు పంచిన ఘనత ఎర్రజెండాకే దక్కిందని,నేటి సమాజంలో భూమి ఉపాధి విద్య వైద్యం కనీస వేతనాలు కార్మిక హక్కులు మహిళలపై హింస సామాజిక అసమానతలు కొనసాగుతున్నాయని,కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సమస్యలను పరిష్కరించకుండా కార్పొరేట్ శక్తులకు అనుకూల విధానాలు అమలు చేస్తున్నాయని,నాటి తెలంగాణ సాయుధ రైతంగా పోరాటంలో భూస్వామ్య దోపిడీకి ఎదురు నిలిచి పేదలు రైతులు కార్మికుల హక్కుల కోసం ఐలమ్మ సాగించిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందని,

ఐలమ్మ పోరాట వారసత్వాన్ని కేవలం జయంతి వర్ధంతి కార్యక్రమాలకే పరిమితం చేయకుండా ప్రజల నిత్యజీవిత సమస్యలపై పోరాటాలుగా మార్చడమే ఆమెకు నిజమైన నివాళి అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు సోమసత్యం, మాసంపల్లి నాగయ్య, ఏదునూరి మదార్, బెల్లి సంపత్, మూస్కు ఇంద్రారెడ్డి, సీనియర్ నాయకులు సోమా అశోక్ బాబు, వివిధ గ్రామాల నాయకులు బాణాల వెంకన్న, కాకర్ల చిన్న సోమయ్య, భాష వైన కుమార్, కే సతీష్, చిట్యాల సంధ్యారాణి, చిట్యాల భారతమ్మ, సిఐటియు నాయకులు పెండ్లి భాస్కర్, ఏనుగతల వెంకన్న, తోటరాజు, సమ్మన్న, కే అశోక్, పెద్దాపురం, దామోదర్, ఫరీదు, ఏ ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## అంకాపూర్లో మోడల్ కూరగాయల

# మార్కెట్ ఏర్పాటు చేయండి

### అసెంబ్లీలో ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి



ఆర్మూర్ విలేఖరి సెప్టెంబర్ 10 (డీకే చాటింపు): ఆర్మూర్ నియోజకవర్గంలోని అంకాపూర్ గ్రామం రాష్ట్రంలోనే ఆదర్శ గ్రామంలో ఉన్నదని కాగా రైతులకు సరియైన మార్కెట్ సౌకర్యం యం లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి అన్నారు. అంకాపూర్ గ్రామంలో మోడల్ కూరగాయల మార్కెట్ మరియు ప్రభుత్వం ద్వారా నిధులు మంజూరు చేసి ఏర్పాటు చేయాలని అసెంబ్లీ ప్రశ్నోత్తరాల సమయంలో స్పీకర్ ద్వారా ప్రభుత్వానికి విన్నవించారు. తోట పని ఉద్యాన వన పంటలపై అసెంబ్లీ వేదిక మీద మాట్లాడుతూ వ్యవసాయ శాఖ మంత్రి కి విన్నవించారు.

# ఏఐకెఎంఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా భూమయ్య



నిజామాబాద్ ప్రతినిధి సెప్టెంబర్ 10(డీకే చాటింపు): రైతు పక్షపాతి,రైతాంగ సమస్యలపై నిరంతరం పోరాడే ఈ జిల్లా వాసి వేల్పూర్ భూమయ్య అఖిల భారత రైతు కూలీ సంఘం ఏఐకేఎంఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అగ్గు ఎర్రన్నతెలిపారు.ఏఐకేఎంఎస్ 9వ రాష్ట్ర మహాసభలు మంచిర్యాల పట్టణ కేంద్రంలో నిర్వహించామని ఆ సభలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల రైతు వ్యతిరేక విధానాలపై లోతైన చర్చచేశామని ఆయన అన్నారు. కేంద్రంలోని ఆర్ఎస్ఎస్, బిజెపి ప్రభుత్వ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వం వ్యవసాయ రంగంలో తీసుకువస్తున్న రైతు వ్యతిరేక చట్టాలు, అమెరికా యురేపియన్ తో చేసుకున్న స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాలు మొత్తం వ్యవసాయరంగాన్ని తీవ్ర సంక్షోభంలోకి నెట్టు తున్నాయని అవి మరింత రైతాంగానికి ఉరితాళ్లుగా మారుతున్నా యని ఆయన అన్నారు.

ఇలాంటి వ్యవసాయరంగ సంక్షోభం ఎదుర్కొంటున్న, తీవ్ర అప్పులో కూరుకుపోతున్న రైతును కుంగదీస్తున్నా యన్నారు. రాబోయే రోజుల్లో రైతులందరిని ఐక్యపరచి బలమైన రైతు ఉద్యమాన్ని నిర్మించేందుకు తగిన కార్యచరణ చేపడుతున్నా మని ఆయన అన్నారు. దేశ వనరులను,సంపదను ,భూములను మోదీ ప్రభుత్వం కార్పొరేట్లకు కట్టబెడుతూ రైతును భూముల నుండి బేద కాల్ చేస్తుందని కార్మిక, ప్రజలను ఉపాధి నుండి దూరం చేస్తుందని విద్యార్థి యువకులను ఉపాధి కల్పించే కార్యక్రమాలు చేపట్టకుండా మత విద్వేషాలు రెచ్చగొట్టే కార్యక్రమాలను గురిచేస్తుందని ఎర్రన్న అన్నారు.

ఈ నేపథ్యంలో ఏఐకేఎంఎస్ జాతీయ 4వ మహాసభను తెలంగాణ గడ్డమీదనే ఈనెల 29,30, 31 తేదీలలో ఖమ్మం పట్టణంలో నిర్వహించబోతున్నామని వారన్నారు. రైతులను రక్షించుకుందాం వ్యవసాయాన్ని కాపాడుకుందాం కార్పొరేట్ చేతుల్లోకి వ్యవసారంగాన్ని కట్టబెట్టే మోదీ ప్రభుత్వ విధానాలను సమరశీల ఐక్య రైతు ఉద్యమల ద్వారా మాత్రమే తిప్పికొట్టగలమని వారన్నారు. అందుకు దేశవ్యాప్తంగా రైతులందరూ ఐక్య అవుతున్నారని ఆ వెలుగు లో ఢిల్లీ తరహా రైతు ఉద్యమాలు వస్తాయని వారు తెలిపారు.

# ఆల్ ఇండియా ప్రొఫెషనల్స్ కాంగ్రెస్ (ఎఐపీసీ) చైర్‌పర్సన్‌గా నియమితు లైన టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కిగౌడ్ ని

### మర్యాద పూర్వకంగా కలిసిన టీపీసీసీ తెలంగాణ రాష్ట్ర ప్రచార కమిటీ సభ్యులు సామిడి గోపాల్ రెడ్డి



మహేశ్వరం, (డీకే చాటింపు) ఆల్ ఇండియా ప్రొఫెషనల్స్ కాంగ్రెస్ (ఎఐపీసీ) చైర్‌పర్సన్‌గా నియమితు లైన టీపీసీసీ తెలంగాణ రాష్ట్ర ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కిగౌడ్ ని మర్యాద పూర్వకంగా కలసి శాలువాతో సత్కారించి పూలబొకే అందజేస్తూ శుభాకాంక్షలు తెలియజేసిన టీపీసీసీ తెలంగాణ రాష్ట్ర ప్రచార కమిటీ సభ్యులు సామిడి గోపాల్ రెడ్డి వారితోపాటు తెలంగాణ రాష్ట్ర ఆర్యవైష్య సంగమ్ చైర్మన్ కాల్వ సుజాత, గారు మరియు తెలంగాణ రాష్ట్ర యూత్ జెనరల్ సెక్రటరీ రవి కాంత్ యువజన నాయకులు చరణ్ సామిడి మట్ట సత్య నారాయణ సార్ల రవి మనోజ్ కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేల అక్రమ సస్పెన్షన్‌కు నిరసనగా గడ్డిఅన్నారంలో రణభేరి

## నల్ల బ్యాడ్జీలతో భారీ ర్యాలీ చేపట్టిన గడ్డిఅన్నారం బిఆర్ఎస్ నాయకులు!

ఎల్బీనగర్, సెప్టెంబర్ 10 (డీకే చాటింపు): తెలంగాణ శాసనసభలో కాంగ్రెస్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కేసీఆర్ పట్ల చేసిన అనుచితల వాక్యాల పట్ల మరియు బి ఆర్ ఎస్ మహిళా ఎమ్మెల్యేల పట్ల పోలీసులు చేసిన నిరంకుశ వైఖరి పట్ల చర్చించాలని ప్రశ్నించిన 22 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను మరియు ఇద్దరు ఎమ్మెల్సీలను నిరంకుశంగా సస్పెండ్ చేయడాన్ని తీవ్రంగా నిరసిస్తూ గడ్డిఅన్నారం డివిజన్ బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు దిల్ సుఖ్ నగర్ వీధుల్లో పోరుబాట పట్టాయి. బిఆర్ఎస్ పార్టీ గడ్డిఅన్నారం శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు అందరూ నల్ల బ్యాడ్జీలు ధరించి, ప్రభుత్వ అణచివేత ధోరణికి వ్యతిరేకంగా నిరసన గళం విప్పారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గడ్డి అన్నారం డివిజన్ మాజీ కార్పొరేటర్ భవాని ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు...సరస్వతీ నగర్ టిటిడి (టీటీడీ) కళ్యాణ మండపం వద్ద ప్రారంభమైన ఈ నిరసన ర్యాలీ, దిల్‌సుఖ్‌నగర్ వైపు వెళ్లే ప్రధాన రహదారి వరకు నల్ల బ్యాడ్జీలతో, చేతుల్లో నిరసన ప్లకార్డులు పట్టుకుని కాంగ్రెస్ ప్రభుత్వానికి మరియు రేవంత్ రెడ్డి నిరంకుశ వైఖరికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ బీఆర్ఎస్ శ్రేణులు ముందుకు సాగారు. ఈ సందర్భంగా భవాని ప్రవీణ్ కుమార్ గారు మాట్లాడుతూ.. చట్టసభల్లో తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గారి మీద అనుచిత వ్యాఖ్యల పట్ల మరియు అసెంబ్లీ గేటు వద్ద మహిళా ఎమ్మెల్యేలపై చేసిన దాడుల మీద చర్చించాలి అని నిలదీస్తే.. సమాధానం చెప్పడం




చేతకాక సస్పెన్షన్ వేటు వేయడం రేవంత్ రెడ్డి ప్రభుత్వ పిరికిపందతనానికి, అహంకారానికి స్పష్టమైన నిదర్శనం! కేటీఆర్ , హరీష్ రావు తో సహా 22 మంది ఎమ్మెల్యేలను అసెంబ్లీ నుండి సస్పెండ్ చేయగలరేమో గానీ.. ప్రజల గుండెల్లో ఉద్భవించిన ఆగ్రహ జ్వాలలను, గడ్డిఅన్నారం వీధుల్లో వినబడుతున్న ఈ నిరసన గళాన్ని మీరు ఆపలేరు! ?ఈ భారీ నిరసన కార్యక్రమంలో గడ్డిఅన్నారం డివిజన్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, ముఖ్య నాయకులు, యువజన, విద్యార్థి, మహిళా విభాగాల ప్రతినిధులు పెద్ద ఎత్తున పార్టీ కార్యకర్తలు పాల్గొని నిరసన ర్యాలీని మహోద్యమంగా విజయవంతం చేశారు.

# గుడివాడలోకి కొడాలి ఎంట్రీ..!



విజయవాడ, : మాజీ మంత్రి కొడాలని రాజకీయాల్లో మళ్లీ క్రియాశీలకం అయ్యారు. వైసీపీ అధినేతను కలవడం, ప్రభుత్వాన్ని విమర్శించడం వంటి పరిణామాలతో ఆయన గుడివాడ రాజకీయాల్లో తిరిగి యాక్టివ్ మోడ్‌లోకి వచ్చారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని తాడేపల్లిలో ఇటీవల కలిసి పార్టీ బలోపేతంపై చర్చించారు. కూటమి ప్రభుత్వంపై, ముఖ్యంగా చంద్రబాబు పాలనపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పిస్తున్నారు. గుడివాడ రాజకీయాల్లో మళ్లీ తన మార్క్ పోరాటాలకు సిద్ధమవుతున్నారు. గుడివాడలోవరసగా గెలిచిన కొడాలి నాని గత ఎన్నికల్లో కూటమి గాలిలో ఓటమి పాలయ్యారు. ఆ తర్వాత ఆయన ఆరోగ్యం బాగా లేక హైదరాబాద్ కే పరిమితమయ్యారు. కొడాలి నాని పై అనేక కేసులు నమోదయ్యాయి. అప్పుడప్పుడు గుడివాడకు రావడం పోలీసు స్టేషన్ కు వచ్చి హాజరు కావడం తిరిగి హైదరాబాద్ వెళ్లిపోతున్నారు. అలాంటి కొడాలి నాని తిరిగి గుడివాడలో వైసీపీ బలోపేతానికి ఆయన సిద్ధమయ్యారని తెలిసింది. మొన్నా మధ్య కొడాలి నాని తన రాజకీయ వారసుడిగా తన సోదరుడి కుమారుడిని ప్రకటించారు. తన రాజకీయ వారసుడిగా తన తమ్ముడి కుమారుడైన కొడాలి అర్జున్ పేరును ప్రకటించారు. నానికి ఇద్దరు కుమార్తెలు ఉండగా, వారికి రాజకీయాలపై ఆసక్తి లేకపోవడంతో సోదరుడి కుమారుడిని వారసుడిగా ఎంపిక చేశారు. రాజకొడాలి అర్జున్ 2029 ఎన్నికల్లో కొడాలి నాని స్వయంగా గుడివాడ బరిలో నిలవనుండగా, ఆ తర్వాత 2034 ఎన్నికల్లో అర్జున్ రాజకీయ రంగప్రవేశం చేస్తారని స్పష్టమైందిస్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తుండగా కొడాలి నాని మళ్లీ యాక్టివ్ అయ్యారు. కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కలసి పనిచేయాలని సూచించారు. కేసులు పెట్టి జైల్లో వేస్తే నెల లేదా ఆరు నెలలు ఉంటామని, తర్వాత బయటకు వస్తామని కొడాలి నాని అన్నారు. అంతే కాదు స్థానికసంస్థల ఎన్నికల్లో గుడివాడ నియోజకవర్గంలో ఎక్కడా ఏకగ్రీవం కానివ్వబోమని ప్రకటించారు. అన్ని స్థానాల్లో వైసీపీ అభ్యర్థులు పోటీ చేస్తారని కొడాలి నాని ప్రకటించారు. గుడివాడలో జరిగిన కార్యకర్తల సమావేశంలో కొడాలి నాని మాట్లాడుతూ తాను కూడా ఇక కార్యకర్తల చెంతనే ఉంటానని, ఎవరూ భయపడాల్సిన అవసరం లేదని అన్నారు. కూటమి ప్రభుత్వంపై వ్యతిరేకత వచ్చిందని, ఇక వచ్చేది వైసీపీ ప్రభుత్వమేనని ఆయన చెప్పడంతో ఇక గుడివాడ అడ్డాగా కొడాలి నాని పనిచేస్తారని ఆయన అనుచరులు చెబుతున్నారు.

# ఎల్బీ నగర్ నియోజకవర్గానికి ఒక టార్చ్ బేరర్

## - మధు యాష్కీ గౌడ్, ఆయన తోనే నియోజిక అభిరుద్ధి సాధ్యం...

- బృందావన్ మిడోస్ కాలనీలో ఉన్న సబ్ లైన్స్ సీసీ రోడ్ల నిర్మాణానికి
- రూ.55 లక్షల నిధులు మంజూరు చేయించిన మధుయాష్కి గౌడ్
- బృందావన్ మెడోస్ కాలనీ అధ్యక్షుడు- పొణుగుపాటి శశికాంత్


ఎల్బీనగర్ (డి కే చాటింపు) సాహెబ్ నగర్ డివిజన్, బృందావన్ మిడోస్ కాలనీ కి సబ్ లైన్స్ సీసీ రోడ్డు నిర్మాణానికి రూ. 55 లక్షల నిధులను టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ మంజూరు చేయించారని బృందావన్ మెడోస్ కాలనీ అధ్యక్షుడు- పొణుగుపాటి శశికాంత్ తెలియజేశా. ఆ కాలనీలో గుంతలమయమైన మట్టి రోడ్ల అవస్థలపై కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు మధుయాష్కీ ని కలిసి వివరించారు. వర్షాకాలంలో బురదమయంగా రోడ్లు ఉండడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని.



ఈ క్రమంలో భాగంగా మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ అధికారులతో మాట్లాడిన ఆయన సిసి రోడ్ల సబ్ లైన్స్ నిర్మాణానికి రూ. 55 లక్షల నిధులు మంజూరు చేయించారు.

పనుల ప్రారంభానికి మధు అన్న వస్తారు అని తెలిపారు., తమ కాలనీలో రోడ్లకు నిధులు మంజూరు చేయించిన మధు అన్నకి కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు, కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలిపారు. గతంలో మా కాలనీ డ్రైనేజీ మెయిన్ లైన్ కనెక్టివిటీ కి సుమారు రూ.60 లక్షలు మరియు డ్రైనేజీ సబ్ లైన్స్ కి రూ. 24.5 లక్షలు, మెయిన్ రోడ్డు సీసీ కి రూ. 35 లక్షలు, మొత్తం గా కాంగ్రెస్ ప్రభుత్వం లో సుమారు 2 కోట్ల నిధులు మా కాలనీ కి మంజూరు చేశారు అని తెలిపారు. కాలనీ వాసుల మధ్య ఐక్యతను దెబ్బతీస్తూ, విభజించి రాజకీయ కుట్రలు ఆపాలి, నియోజిక ప్రజలు అన్ని గమనిస్తున్నారు. ఎల్బీ నగర్ లో పార్టీలకు అతీతంగా మధు అన్న అందరికీ పనులు చేస్తున్నారు, సీఎం రేవంత్ అన్న ఇచ్చిన మాట ప్రకారం అధిక నిధులు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎల్బీ నగర్ కి కేటాయిస్తున్నారు అని, బృందావన్ మెడోస్ కాలనీ అధ్యక్షుడు పొణుగుపాటి శశికాంత్ ఈ సందర్భముగా సాహెబ్ నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడికి శుభాకాంశలు తెలిపారు.

# విజయసాయిపార్టీ లీకుల వ్యూహం ఏమిటీ..?



నెల్లూరు, : వైఎస్సార్‌సీపీలో ఒకప్పుడు నంబర్-2గా చక్రం తిప్పి, ఆ తర్వాత రాజకీయ సన్యాసం ప్రకటించిన మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి మళ్లీ ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారారు. వైఎస్సార్‌సీపీ అధికారం కోల్పోయిన అనంతరం తన పదవికి, పార్టీకి రాజీనామా చేసి వ్యవసాయం చేసుకుంటాను అని చెప్పిన ఆయన, ఇప్పుడు సడన్‌గా కొత్త పొలిటికల్ ఇన్నింగ్స్ ప్రారంభించేందుకు సిద్ధమయ్యారు. రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేసిన తొలినాళ్లలో విజయసాయిరెడ్డి బీజేపీ గూటికి చేరుతారని విస్తృత ప్రచారం జరిగింది. ఢిల్లీ స్థాయిలో ఆయనకున్న పరిచయాలు, కేంద్ర పెద్దలతో ఉన్న సంబంధాల దృష్ట్యా కమలం తీర్థం పుచ్చుకుంటారని భావించారు. అయితే, ఏపీలో టీడీపీ-బీజేపీ-జనసేన కూటమి అధికారంలో ఉంది. విజయసాయిరెడ్డిని పార్టీలోకి తీసుకుంటే టీడీపీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందనే భావనతో పాటు, కూటమి ధర్మాన్ని పాటించేందుకు కేంద్ర బీజేపీ నాయకత్వం ఆయన చేరికపై సుముఖత చూపలేదని సమాచారం. బీజేపీ తలకదనం లేకపోవడంతో, అలాగే ఇతర జాతీయ పార్టీల వైపు వెళ్లే అవకాశం లేకపోవడంతో ఆయనకు సొంత బాట పట్టడం తప్ప మరో ప్రత్యామ్నాయం లేకుండా పోయింది. కొన్ని రోజులుగా ఆయన తిరిగి పాతగూటికి వెళ్తారని ప్రచారం జరుగుతున్నా అది దాదాపు అసాధ్యమని అంటున్నారు. వైఎస్సార్‌సీపీలో అంతర్గతంగా పెరిగిన విభేదాలు, కోటరీతో విభేదించి బయటకు రావడం, ఆ తర్వాత ఆ పార్టీ అధినాయకత్వాన్ని ఉద్దేశించి సోషల్ మీడియా ద్వారా విమర్శనాత్మక పోస్టులు పెట్టడం వల్ల జగన్‌తో ఆయనకు గ్యాప్ పెరిగింది. ఎన్నికల ఓటమి తర్వాత జగన్ కూడా విజయసాయిరెడ్డి వ్యాఖ్యల పట్ల అసంతృప్తిగా ఉన్నారని, ఆయనను తిరిగి చేర్చుకోవడానికి జగన్ సిద్ధంగా లేరనే అభిప్రాయం వినిపించడంతో విజయసాయిరెడ్డి పూర్తిగా వైఎస్సార్‌సీపీ అధ్యాయానికి స్వస్తి చెప్పారని భావించవచ్చు.ఈ పరిణామాలతో విజయసాయిరెడ్డి భారత్ జన వికాస్ పేరుతో సరికొత్త రాజకీయ పార్టీ ఏర్పాటుకు ముహూర్తం ఖరారు చేసుకుంటున్నట్లు లీకులు బయటకు వచ్చాయి. శ్రావణ మాసం ముగిసేలోపు పార్టీ ప్రకటన ఉండే అవకాశం ఉందనే ప్రచారం సాగుతోంది. మహిళలు, రైతులు, యువత, సమగ్ర రాష్ట్రాభివృద్ధే ఎజెండాగా ప్రాంతాల వారీగా సభలు నిర్వహించాలని ఆయన యోచిస్తున్నారు. అయితే ఈ పార్టీ వెనుక మరికొందరు ముఖ్యుల ఆశీస్సులు ఉన్నాయా? లేదా ఇతర రాజకీయ శక్తులు తెరవెనుక ఉండి నడిపిస్తున్నాయా? అనే సందేహాలు కూడా రాజకీయ వర్గాల్లో వ్యక్తమవుతున్నాయి. ఆంధ్రప్రదేశ్ రాజకీయ క్షేత్రం ప్రస్తుతం టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి , వైఎస్సార్‌సీపీల మధ్య ముఖాముఖి పోరుగా ఉంది. ఈ బైపోలార్ పొలిటికల్ వాతావరణంలో మూడో శక్తిగా నిలబడటం లేదా సొంత పార్టీతో ప్రభావం చూపడం అత్యంత సంక్లిష్టమైన అంశం. విజయసాయిరెడ్డికి మాస్ క్యాడర్ ఆధారిత ప్రజాదరణ లేకపోవడం, కేవలం ఆర్గనైజర్ , స్ట్రాటజిస్ట్‌గా మాత్రమే గుర్తింపు ఉండటం ప్రధాన పరిమితి. ఒకవేళ పార్టీ పెట్టినా, ఆయన సాధించే ఓటింగ్ శాతం కూటమికి లాభం చేకూరుస్తుందా లేక వైఎస్సార్‌సీపీ ఓట్ బ్యాంక్‌కే గండికొడుతుందా అనేది వేచి చూడాలి. భారీ ఆర్థిక వనరులు, బలమైన క్యాడర్ లేనిదే కొత్త పార్టీ నిలదొక్కుకోవడం కష్టమనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

# పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ


## కలెక్టరేట్ లో ఘనంగా నివాళులు అర్పించిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్




జగిత్యాల, సెప్టెంబర్10,(డీకే చాటింపు): తెలంగాణ రైతాంగ పోరాటంలో వీరవనితగా గుర్తింపు పొందిన ఐలమ్మ వర్ధంతి కార్యక్రమం జిల్లా కలెక్టరేట్ లో గురువారం జిల్లా బిసి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించగా జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ పాల్గొని, వీరనారి చాకలి ఐలమ్మచిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ..వీరనారి చాకలి ఐలమ్మ తెలంగాణ రైతాంగ పోరాటంలో వీరవనితగా గుర్తింపు పొందిందన్నారు. వీరనారి చాకలి ఐలమ్మ త్యాగాలను స్మరిస్తూ, ప్రభుత్వం ఆమె జయంతి, వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహిస్తుంద న్నారు. వీరనారి చాకలి ఐలమ్మపేరిట మహిళా విశ్వవిద్యాలయం, ఏప్రిల్ 2022లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాదులోని కోఠి మహిళా కళాశాలను తెలంగాణ తొలి మహిళా విశ్వవిద్యాలయంగా ప్రకటించింది. ఆ తర్వాత 2024లో అది వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాల యంగా అవతరించిందని వివరించారు. ఆమెను ఆదర్శంగా తీసుకుని మహిళలు స్ఫూర్తి పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి.ఎస్. లత, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి.రాజ గౌడ్, జిల్లా రెవెన్యూ అధికారి కే. వై. ప్రసాద్, జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొని వీరనారి చాకలి ఐలమ్మ చిత్రపటానికి పుష్పాలతో ఘనంగా నివాళులర్పించారు.



# చాకలి ఐలమ్మకు నివాళిలు అర్పించిన మున్సిపల్ చైర్మన్





ఆర్మూర్ విలేకరి సెప్టెంబర్ 10(డీకే చాటింపు) : నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ డివిజన్ మున్సిపల్ పట్టణంలోని తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకొని పట్టణంలోని దోభిఘాట్ వద్ద ఉన్న ఆమె విగ్రహానికి మున్సిపల్ చైర్‌పర్సన్ గోనె లహరి రఘు, మున్సిపల్ కమిషనర్ శ్రీహరి రాజులు పూలమాలలువేసి ఘనంగానివాళు లర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ మాట్లాడుతూ, తెలంగాణ సాయుధ రైతంగాపోరాటంలో వీర వనితగా గుర్తిపు పొందిందన్నారు .విరానారి చాకలి ఐలమ్మ త్యాగాలను స్మరిస్తూ ప్రభుత్వం ఆమె జయంతి వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహి స్తుందన్నారు విరానారి చాకలి ఐలమ్మ పేరిట హైదరాబాద్ కోటి లోనీ మహిళా కళాశాలను మహిళా విశ్వ విద్యాలయంగా ఏప్రిల్ 2022 లో తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ మహిళా విశ్వవిద్యాలయం గా ప్రకటించిందన్నారు.

# ఏపీలో వడివడిగా మెట్రో అడుగులు

**విజయవాడ:** దేశంలోని చాలా నగరాలల్లో మెట్రో రైలు సేవలు అందుబాటులోకి వచ్చాయి. మెట్రో సేవలు కలిగిన రాష్ట్రాల జాబితాలోకి త్వరలో ఏపీ కూడా చేరబోతోంది. ఇతర రాష్ట్రాల్లో కేవలం ఒక ఒకటి, అరా నగరాల్లోనే మెట్రో సేవలు కొనసాగుతుంటే.. ఏపీలో ఏకంగా రెండు నగరాల్లో మెట్రో సేవలు అందుబాటులోకి రానున్నాయి. ఈ మేరకు ఏపీలోని విజయవాడ, విశాఖపట్నంలలో మెట్రో రైలు ప్రాజెక్టులకు సంబంధించిన డీపీఆర్ లకు కేంద్రం ఆమోద ముద్ర పడే దిశగా వడివడిగా అడుగులు పడుతున్నాయి. ఈ రెండు ప్రాజెక్టులకు సంబంధించిన ఆర్థిక మదింపును కేంద్రం ప్రారంభించింది. అంటే?ఈ ప్రాజెక్టులకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టేనని చెప్పవచ్చు. తెలుగు నేల విభజన తర్వాత విభజిత ఏపీలో తొలి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన టీడీపీ? 2015లోనే విజయవాడతో పాటుగా విశాఖలో మెట్రో సేవల కోసం కేంద్రానికి ప్రతిపాదనలు పంపింది. ఈ ప్రతిపాదనలపై నాడు ఓ మోస్తరు అడుగులు పడినా? 2019లో టీడీపీ ఓడిపోవడం, వైసీపీ అధికారంలోకి రావడంతో ఆ ప్రాజెక్టులు కాస్తా అటకెక్కేశాయి. అయితే 2024 ఎన్నికల్లో జనసేన, బీజేపీలతో కలిసిన టీడీపీ? తిరిగి అధికారం చేజిక్కించుకుంది. అంతేకాకుండా అటు కేంద్రంలో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ సర్కారు, ఇటు ఏపీలో టీడీపీ నేతృత్వంలోని కూటమి సర్కారు కొలువు దీరడంతో? సీఎం నారా చంద్రబాబునాయుడు మరోమారు మెట్రో ప్రాజుక్టుల బూజు దులిపారు. విజయవాడ, విశాఖల మెట్రో రైలు ప్రాజెక్టులకు సంబంధించి డీపీఆర్ లను రూపొందించిన కూటమి సర్కారు.. వాటిని కేంద్రం పరిశీలనకు పంపింది. ఈ ప్రతిపాదనలపై దృష్టి సారించిన కేంద్రం? ఇటీవలే ఈ ప్రాజెక్టుకు సంబంధించిన ఆర్థిక మదింపును ప్రారంభించింది. ఈ ప్రక్రియ పూర్తి కాగానే? ఈ రెండు ప్రాజెక్టులకు కేంద్రం ఆమోద ముద్ర పడనుంది. ఆ వెంటనే విజయవాడ, విశాఖల్లో మెట్రో రైలు ప్రాజెక్టుకు సంబంధించిన భూసేకరణ కూడా ప్రారంభం కానుంది. వెరసి అతి త్వరలోనే ఈ రెండు నగరాల్లో మెట్రో రైలు సేవలు అందుబాటులోకి రానున్నాయన్న మాట. రెండు నగరాల్లో మొత్తంగా 84.63 కిలో మీటర్ల మేర మెట్రో రైలు సేవలు అందుబాటులోకి వస్తాయి. ఇక విజయవాడ మెట్రో రైలు ప్రాజెక్టు విషయానికి వస్తే..పండిట్ నెహ్రూ బస్టాండ్ నుంచి గన్నవరం, పెనమలూరు దారా తొలి దశ మెట్రో రైలు సేవలు ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు బందరు రోడ్డు, ఏలూ రోడ్డు, గన్నవరం, పెనమలూరుల్లో భూసేకరణకు అధికారులు రంగం సిద్ధం చేస్తున్నారు. నగరంలో 38.40 కిలో మీటర్ల మేర ఏర్పాటు కానున్న మెట్రో ప్రాజెక్టుకు రూ.10,118 కోట్ల నిధులు అవసరం కానున్నాయి. బస్టాండ్ నుంచి గన్నవరం, పెనమలూరుల




వరకు రెండు మార్గాల్లో మెట్రో ఏర్పాటు కానుంది. విశాఖ మెట్రో విషయానికి వస్తే? నగరంలో మూడు మార్గాల్లో 46.22 కిలో మీటర్ల మేర మెట్రో రైలు ప్రాజెక్టు ఏర్పాటు కానుంది. డబుల్ డెక్కర్ మోడ్ లో ఈ వ్యవస్థ ఏర్పాటు కానుంది. మూడు మార్గాల్లో కలిపి 43 మెట్రో స్టేషన్లు ఉంటాయి. ఇందుకోసం రూ.11,498 కోట్ల నిధులు అవసరం కానున్నట్లుగా డీపీఆర్ లో పేర్కొన్నారు. ఇక ఈ మెట్రో స్టీల్ ప్లాంట్, గాజువాక, ఎన్ఏడీ, తాటిచెట్లపాలెం, గురుద్వారా, మద్దిలపాలెం, హనుమంతువాకల్లో ఇంటిగ్రేటెడ్ మెట్రో స్టేషన్లు ఏర్పాటు కానుండగా? కొమ్మాది వరకూ మెట్రో ఏర్పాటు కానుంది. రెండు ప్రాజెక్టులకు కలిపి మొత్తంగా రూ.21,616 కోట్ల మేర నిధులు అవసరం కానున్నాయి. ఈ నిధుల్లో రాష్ట్రం వాటా 20 శాతం కాగా?కేంద్రం కూడా తన వంతుగా మరో 20 శాతం నిధులను అందించనుంది. ఇక మిగిలిన 60 శాతం నిధులను ఆయా ఆర్థిక సంస్థల నుంచి రుణం రూపేణా సేకరించే దిశగా డీపీఆర్ రెడీ అయ్యింది. ఏపీలో కొనసాగుతున్న పారిశ్రామిక ప్రగతి, అమరావతి అభివృద్ధిలను పరిశీలిస్తున్న పలు ప్రైవేట్ అంతర్జాతీయ సంస్థలు మెట్రో ప్రాజెక్టులో నిధులు వెచ్చించేందుకు సిద్ధంగా ఉన్నాయి. వెరసి త్వరలోనే ఏపీలో రెండు ప్రాజెక్టులు ఒకేసారి పట్టాలెక్కనున్నాయని చెప్పవచ్చు.

## వేసవి కాలంలో అమృతం 'చెరకు రసం'.. డీహైడ్రేషన్, ఎండదెబ్బకు చెక్ పెట్టాలంటే ఇది తాగాల్సిందే!



వేసవి కాలంలో ఉష్ణోగ్రతలు పెరిగే కొద్దీ శరీరాన్ని చల్లబరచేందుకు చాలా మంది సహజంగానే చల్లని పానీయాలవైపు మొగ్గు చూపుతారు. నిమ్మరసం (నీంబూ పానీ), చల్లని లస్సీలు వంటి సంప్రదాయ పానీయాలు తక్షణ ఉపశమనం ఇస్తాయని భావిస్తారు. ఈ జాబితాలో చెరకు రసం (షుగర్‌కేన్ జ్యూస్) కూడా ప్రముఖంగా ఉంటుంది. ఇది సహజంగా తీయగా, తాజాగా అనిపించడంతోపాటు శరీరాన్ని చల్లబరుస్తుందని చాలామంది నమ్మకం. అయితే తీవ్రమైన ఎండలో ఇది నిజంగా హీట్ స్ట్రోక్‌ను నివారిస్తుందా? శరీరానికి అవసరమైన హైడ్రేషన్‌ను అందిస్తుందా? అనే విషయాలపై చెరకు రసం గురించి కొన్ని అపోహలు ఉన్నాయి. వాటిని వైద్యులు వివరిస్తున్నారు. హైడ్రేషన్ జరుగుతుందా..హీట్ స్ట్రోక్ అనేది శరీరం తన ఉష్ణోగ్రతను నియంత్రించలేని ప్రమాదకర పరిస్థితి. ఇది ముఖ్యంగా డీహైడ్రేషన్, ఎలక్ట్రోలైట్ లోపం వల్ల వస్తుంది. చెరకు రసం తాగితే చల్లగా అనిపించినా, ఇది హీట్ స్ట్రోక్‌ను నివారించడానికి అవసరమైన ముఖ్య పోషకాలను అందించదు. చెరకు రసం ఎలక్ట్రోలైట్ డ్రింక్‌లా పనిచేస్తుందని ఒక పెద్ద అపోహ ఉంది. వాస్తవానికి చెమట ద్వారా శరీరం ఒక లీటర్‌కు సుమారు 900 మిల్లీగ్రాముల సోడియంను కోల్పోతుంది.

సోడియం శరీరంలో నీటిని నిల్వ ఉంచడంలో కీలకం. ఇది తక్కువగా ఉంటే హైడ్రేషన్ పూర్తిగా జరగదు. అందుకే చెరకు రసం తాగడం అంటే అసలు శరీరాన్ని హైడ్రేట్ చేయడం కాకుండా చక్కెర నీరు తాగినట్లే అవుతుందని నిపుణులు చెబుతున్నారు. దీనికంటే కొంచెం ఉప్పు కలిపిన నిమ్మరసం తాగడం ఎంతో మేలు చేస్తుంది.అధికంగా చక్కెర..ఇంకో ముఖ్య అంశం చక్కెర పరిమాణం. ఒక గ్లాస్ చెరకు రసంలో సుమారు 25 నుంచి 40 గ్రాముల వరకు చక్కెర ఉంటుంది. ఇది రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను ఒక్కసారిగా పెంచే ప్రమాదం ఉంటుంది. ముఖ్యంగా ఖాళీ కడుపుతో తాగితే ఇది మరింత ప్రభావం చూపుతుంది. తాత్కాలికంగా శక్తి ఇచ్చినా, దీర్ఘకాలికంగా హైడ్రేషన్‌కు పెద్దగా సహాయపడదు. హైజీన్ కూడా చెరకు రసం విషయంలో పెద్ద సమస్యగా మారుతుంది. రోడ్డుపై అమ్మే జ్యూస్ స్టాళ్లు ఎక్కువసేపు ఎండలో ఉంటాయి. వాడే ఐస్ కూడా శుద్ధి చేసిన నీటితో తయారై ఉండదు. ఈ కారణాల వల్ల ఈ.కోలి, టైఫాయిడ్, జాండిస్ వంటి ఇన్ఫెక్షన్లు వచ్చే ప్రమాదం ఉంటుంది.ఉప్పు, నిమ్మరసం కలిపిన నీళు బెటర్..అయితే వేసవిలో ఏం తాగాలి? అంటే.. నిపుణుల సూచన ప్రకారం సాదాసీదా నీరు అత్యుత్తమం.

# 14 రోజులపాటు రోజూ ఒక కోడిగుడ్డును తింటే శరీరంలో కనిపించే మార్పులు ఇవే..!



గుడ్లు రోజువారీ ఆహారంలో అత్యంత సాధారణంగా ఉపయోగించే పదార్థాల్లో ఒకటి. వీటిని తేలికగా వండుకోవచ్చు, ఎన్నో వంటకాలతో కలిపి తినవచ్చు, ముఖ్యంగా ప్రోటీన్ కోసం చాలా మంది గుడ్లపై ఆధారపడుతుంటారు. కొందరికి ఇవి ప్రతి రోజు బ్రేక్‌ఫాస్ట్‌లో తప్పనిసరి కాగా, మరికొందరికి కొలెస్ట్రాల్ గురించి సందేహాలు ఉంటాయి. అయితే గుడ్లు కేవలం సులభమైన ఆహారమే కాదు, ఇవి శరీరానికి అవసరమైన అనేక పోషకాలను కలిగి ఉంటాయి. మెదడు పనితీరు, శక్తి స్థాయిలు, చర్మం, జుట్టు, కంటి ఆరోగ్యం వంటి అంశాల్లో కూడా గుడ్లు ముఖ్య పాత్ర పోషిస్తాయి. ఇక 14 రోజుల పాటు గుడ్లను ప్రతిరోజూ తింటే శరీరంలో కొన్ని మార్పులు కనిపిస్తాయని నిపుణులు తెలియజేస్తున్నారు.


మెదడు పనితీరుకు, కళ్ల ఆరోగ్యానికి..

మొదటగా మెదడు పనితీరు మెరుగుపడుతుంది. గుడ్లలో కోలిన్ అనే పోషకం అధికంగా ఉంటుంది. ఇది మెదడులో అసెటైల్కోలిన్ అనే న్యూరోట్రాన్స్‌మిటర్ తయారీలో సహాయపడుతుంది. ఇది జ్ఞాపకశక్తి, ఏకాగ్రతను మెరుగుపరచడంలో సహకరిస్తుంది. రెండవది, కొలెస్ట్రాల్ సమతుల్యం మెరుగుపడే అవకాశం ఉంటుంది. గుడ్లు కొలెస్ట్రాల్ పెంచుతాయని భావన ఉన్నప్పటికీ, చాలా మందిలో ఇవి హెచ్‌డీఎల్ (మంచి కొలెస్ట్రాల్) స్థాయిలని పెంచడంలో సహాయపడతాయని నిపుణులు చెబుతున్నారు. ఇది గుండె ఆరోగ్యానికి ఉపయోగకరం. మూడవది, కంటి ఆరోగ్యానికి గుడ్లు మేలు చేస్తాయి. గుడ్ల పచ్చసొనలో లుటీన్, జియాజాంతిన్ అనే యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి హానికరమైన బ్లూ లైట్ నుంచి కళ్లను రక్షించడంలో సహాయపడతాయి. దీర్ఘకాలికంగా కంటి ఆరోగ్యాన్ని కాపాడుతాయి.

జుట్టు, చర్మం సంరక్షణకు..

నాలుగవది, జుట్టు, చర్మం, గోర్లు ఆరోగ్యంగా ఉండటానికి గుడ్లు సహాయపడతాయి. గుడ్లలో సల్ఫర్ కలిగిన అమినో ఆమ్లాలు ఉంటాయి. ఇవి కెరాటిన్ అనే ప్రోటీన్ తయారీలో కీలక పాత్ర పోషిస్తాయి. దీంతో జుట్టు బలంగా, చర్మం ఆరోగ్యంగా, గోర్లు దృఢంగా మారుతాయి. ఇలా 14 రోజుల పాటు గుడ్లు తీసుకోవడం వల్ల శరీరంలో అనేక మంచి మార్పులు జరుగుతాయి. ఇక గుడ్లు తినని వారు కూడా ప్రత్యామ్నాయంగా కొన్ని ఆహారాలను తీసుకోవచ్చు. వెజిటేరియన్ల కోసం సోయా ఆధారిత ఆహారాలు మంచి ఎంపిక అని నిపుణులు సూచిస్తున్నారు.

## పేగుల్లో మంచి బ్యాక్టీరియా: కేవలం జీర్ణక్రియకే కాదు.. ఈ ఆరోగ్య ప్రయోజనాల కోసం కూడా తప్పనిసరి!



పేగుల్లో మంచి బ్యాక్టీరియా కేవలం జీర్ణ వ్యవస్థకే కాదు, వీటికి కూడా అవసరమే..! ఇప్పటికే చాలా మందికి ప్రోటీన్ తీసుకోవడం, స్ట్రెంగ్త్ ట్రైనింగ్, ఎక్కువ కాలరీలు తీసుకోవడం కండరాల పెరుగుదలకు ముఖ్యమని తెలుసు. అయితే, ఇటీవల జరిగిన ఒక అధ్యయనం కండరాల శక్తి, శారీరక పనితీరును ప్రభావితం చేసే మరో ముఖ్య అంశాన్ని గుర్తించింది. పేగుల్లో మంచి బ్యాక్టీరియా కేవలం జీర్ణ వ్యవస్థకే కాదు, వీటికి కూడా అవసరమే..!ఇప్పటికే చాలా మందికి ప్రోటీన్ తీసుకోవడం, స్ట్రెంగ్త్ ట్రైనింగ్, ఎక్కువ కాలరీలు తీసుకోవడం కండరాల పెరుగుదలకు ముఖ్యమని తెలుసు. అయితే, ఇటీవల జరిగిన ఒక అధ్యయనం కండరాల శక్తి, శారీరక పనితీరును ప్రభావితం చేసే మరో ముఖ్య అంశాన్ని గుర్తించింది. పేగుల్లో ఉండే ఒక ప్రత్యేకమైన మంచి బ్యాక్టీరియా కండరాల బలం పెంచడంలో నేరుగా సహాయపడుతుందని ఈ పరిశోధన వెల్లడించింది. ఇది గట్–మసిల్ యాక్సిస్ అనే కొత్త భావనకు బలమైన ఆధారాలను అందిస్తోంది. అంటే పేగులలోని సూక్ష్మజీవుల వాతావరణం కండరాల పనితీరును ప్రభావితం చేస్తుంది. గట్–మసిల్ యాక్సిస్ అనేది జీర్ణవ్యవస్థ (గాస్ట్రోఇంటెస్టైనల్ ట్రాక్ట్), కండరాల మధ్య ఉండే ద్విముఖ సంబంధం. పేగుల ఆరోగ్యం కండరాల పరిమాణం, పనితీరును ప్రభావితం చేస్తుంది. అదే సమయంలో శారీరక వ్యాయామం కూడా పేగులలోని మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందేందుకు దోహదపడుతుంది.గట్ అనే జర్నల్‌లో ప్రచురితమైన ఈ అధ్యయనం ప్రకారం రోసిబ్యూరియా ఇనులినివోరాన్స్ అనే మంచి బ్యాక్టీరియా కండరాల పనితీరుకు సహజ బూస్టర్‌లా పనిచేస్తుందని వెల్లడైంది. ఇది కేవలం ఆహారాన్ని జీర్ణం చేయడమే కాకుండా, కండరాలు నిర్మాణం అయ్యేందుకు, సమర్థవంతంగా పనిచేయడానికి సంకేతాలు పంపుతుంది. ఇక ఈ పరిశోధనల్లో కొన్ని ముఖ్యాంశాలను కూడా పరిశోధకులు గుర్తించారు. వృద్ధుల్లో ఈ బ్యాక్టీరియా ఎక్కువగా ఉన్నవారికి హ్యాండ్‌గ్రిప్ శక్తి దాదాపు 30 శాతం ఎక్కువగా కనిపించిందని గుర్తించారు. యువతలో ఈ బ్యాక్టీరియా శక్తి మాత్రమే కాకుండా స్టామినా పెరుగుదలతో కూడా సంబంధం కలిగి ఉంది. ఎలుకలపై చేసిన పరీక్షల్లో ఈ బ్యాక్టీరియా ఇచ్చిన గ్రూప్‌లో గ్రిప్ శక్తి 30 శాతం పెరిగింది. మనుషుల్లో కూడా ఈ బ్యాక్టీరియా అధికంగా ఉన్నవారికి లెగ్ ప్రెస్, బెంచ్ ప్రెస్ వంటి వ్యాయామాల్లో మెరుగైన ఫలితాలు కనిపించాయి.కండరాలకు శక్తిని ఇస్తుంది..ఇక ఈ బ్యాక్టీరియా శరీరంలో అమినో ఆమ్లాల వినియోగాన్ని మార్చుతుంది. ఇది కండరాలకు అవసరమైన శక్తి మార్గాలను యాక్టివేట్ చేసి, కండర కణాలు అధిక శక్తిని ఉత్పత్తి చేసుకునేలా సహాయపడుతుంది. సాదారణంగా చెప్పాలంటే ఇది కండరాలకు ఇంధనం అందించే విధానాన్ని మెరుగుపరుస్తుంది.

## ముఖంపై వాపుతో ఇబ్బంది పడుతున్నారా? కారణాలు మరియు నివారణ మార్గాలు ఇవే!



ఇంటర్నెట్‌లో ప్రస్తుతం రిలాక్సింగ్ ఫేస్ మసాజ్ వీడియోలు విపరీతంగా వైరల్ అవుతున్నాయి. అలాగే ముఖంలో వచ్చే ఇన్‌ఫ్లమేషన్ (వాపు) తగ్గిస్తాయని చెప్పే హెర్బల్ షాట్స్ కూడా చాలామంది ఉపయోగిస్తున్నారు. ఇన్‌ఫ్లమేషన్ అనేది శరీరంలోని రోగనిరోధక వ్యవస్థ గాయాలు లేదా ఇన్‌ఫెక్షన్లకు ప్రతిస్పందనగా వచ్చే సహజ ప్రక్రియ. అయితే ఇది ఎక్కువకాలం కొనసాగితే హృదయ రోగాలు, మధుమేహం, ఆటో ఇమ్యూన్ వ్యాధులు, క్యాన్సర్ వంటి తీవ్రమైన సమస్యలకు దారితీసే అవకాశం ఉంటుంది. అదే విధంగా ముఖంపై వచ్చే ఇన్‌ఫ్లమేషన్ వల్ల ఎర్రబడటం, వాపు, పఫ్‌నెస్ వంటి లక్షణాలు కనిపించి రూపాన్ని ప్రభావితం చేస్తాయి. ముఖంపై ఇన్‌ఫ్లమేషన్ ఎక్కువకాలం కొనసాగితే ఇన్‌ఫ్లమేజింగ్ అనే పరిస్థితి ఏర్పడుతుంది. దీని వల్ల కొల్లాజెన్, ఎలాస్టిన్ వంటి ముఖ్యమైన ప్రోటీన్లు దెబ్బతిని చర్మం ముందుగానే ముడతలు పడటం, వదులుగా మారటం, చర్మ రంగు అసమానంగా మారటం జరుగుతుంది.

# కొండా వివాదం.. సునామీయేనా..?



**హైదరాబాద్:** తెలంగాణ మంత్రివర్గంలో మునుపెన్నడూ లేని విధంగా రాజకీయ పరిణామాలు వేగంగా మారుతున్నాయి. దేవాదాయ, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖను కేబినెట్ నుంచి తప్పించడం దాదాపు ఖాయమైనట్లేనని గాంధీ భవన్ వర్గాల్లో జోరుగా ప్రచారం సాగుతోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా ఢిల్లీ పర్యటనలో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్, మల్లికార్జున ఖర్గేలతో భేటీ అయి పార్టీ క్రమశిక్షణ, మంత్రి వైఖరిపై స్పష్టమైన సమాచారం అందించినట్లు తెలుస్తోంది. అయితే, ఆమె చేత ముందే రాజీనామా చేయించాలా లేక రాబోయే కేబినెట్ విస్తరణలో భాగస్వామ్య మార్పుగా చూపి గౌరవంగా పక్కన పెట్టాలా అనే అంశంపైనే అధిష్టానం కసరత్తు చేస్తోంది. ఈ వివాదానికి ప్రధాన కారణం మంత్రి కొండా సురేఖ కుమార్తె సుస్మిత కాంగ్రెస్ నాయకత్వం , సీఎం రేవంత్ రెడ్డి ని లక్ష్యంగా చేసుకుని చేసిన తీవ్రమైన వ్యాఖ్యలే . ఇప్పటికే టీపీసీసీ క్రమశిక్షణా కమిటీ ఈ వ్యవహారంపై నివేదికను సేకరించి అధిష్టానానికి నివేదించింది. కేవలం ఒక బీసీ మహిళా మంత్రిపైనే వేటు వేస్తే సమాజంలో లేదా పార్టీ వర్గాల్లో ప్రతికూల సంకేతాలు వెళ్తాయనే భావనతో, ఈ మార్పును కేవలం సురేఖ తొలగింపుగా కాకుండా పూర్తి స్థాయి కేబినెట్ పునర్వ్యవస్థీకరణగా చూపించేందుకు కాంగ్రెస్ పెద్దలు వ్యూహరచన చేస్తున్నారు. మరోవైపు, ఈ పరిణామాలను కొండా దంపతులు తేలిగ్గా తీసుకునే పరిస్థితి కనిపించడం లేదు. తాము దశాబ్దాలుగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో సుదీర్ఘ రాజకీయ ప్రయాణాన్ని కొనసాగించామని, తమను కేబినెట్ నుంచి ఏకపక్షంగా తొలగిస్తే ఊరుకునేది లేదని వారు పరోక్ష హెచ్చరికలు జారీ చేస్తున్నారు. ఒకవేళ బలవంతంగా పదవి నుంచి తప్పిస్తే, ఎమ్మెల్యే పదవికి కూడా రాజీనామా చేసి వరంగల్ ఈస్ట్ స్థానానికి ఉపఎన్నిక తీసుకువచ్చే ధోరణిలో వారు ఉన్నట్లు తెలుస్తోంది. ఇది జరిగితే కాంగ్రెస్ ప్రభుత్వానికి కొత్త చిక్కులు తెచ్చిపెట్టడం ఖాయం. కాంగ్రెస్ అధిష్టానానికి ఇది అత్యంత క్లిష్టమైన సమస్యగా మారింది. బీసీ సామాజిక వర్గానికి చెందిన బలమైన నాయకురాలిగా ఉన్న కొండా సురేఖపై చర్యలు తీసుకుంటే, ప్రతిపక్ష బిఆర్ఎస్, బిజెపిలు కాంగ్రెస్ బీసీ వ్యతిరేక వైఖరి అవలంబిస్తోందని విమర్శించే అవకాశం ఉంది. ఈ రాజకీయ నష్టాన్ని భర్తీ చేసేందుకే మన్నూర్ కాపు సామాజిక వర్గానికే చెందిన విప్ ఆది శ్రీనివాస్ లేదా ఇతర సీనియర్ బీసీ నేతలకు మంత్రివర్గంలో చోటు కల్పించాలని రేవంత్ రెడ్డి ప్రతిపాదిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఈ కేబినెట్ పునర్వ్యవస్థీకరణలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, స్పీకర్ గడ్డం ప్రసాద్ వంటి ఇతరుల ప్రవేశంపై కూడా ఊహాగానాలు సాగుతుండటంతో, కేవలం ఒకే మంత్రిని టార్గెట్ చేశారనే భావనను తగ్గించేందుకు అధిష్టానం శ్రమిస్తోంది. అయితే కొండా దంపతుల తిరుగుబాటు నైజం తెలిసిన కాంగ్రెస్ పెద్దలు, ఆమెను అసంతృప్తికి గురికాకుండా ఇతర కీలక నామినేటెడ్ పోస్టుతో నచ్చజెప్పే ప్రయత్నాలు కూడా సమాంతరంగా సాగిస్తున్నారు. రేవంత్ రెడ్డి తన పాలనాపరమైన, పార్టీ పరమైన పట్టును నిరూపించుకోవడానికి ఈ నిర్ణయం కీలకంగా మారింది. ఒకవేళ కొండా సురేఖను కేబినెట్ నుంచి తప్పించి, ఆమె తిరుగుబాటు బావుటా ఎగరేస్తే తెలంగాణ కాంగ్రెస్‌లో అంతర్గత విభేధాలు రచ్చకెక్కడం ఖాయం. రాబోయే ఢిల్లీ నిర్ణయం తెలంగాణ రాజకీయాల్లో ఎలాంటి మలుపు తిప్పుతుందో వేచి చూడాలి.

# కేటీఆర్ మైండ్ గేమ్..



హైదరాబాద్, : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పని చేయని ప్రతిపక్ష నేత కేసీఆర్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఊరూవాడ నిరసనలు చేపట్టాలని కూడా పిలుపునిచ్చారు. వ్యూహాత్మకంగా విసిరిన కేసీఆర్ రాజీనామా బాణాన్ని తట్టుకోవడం బీఆర్ఎస్‌కు తాత్కాలికంగా ఇబ్బందికర అంశమే అయినప్పటికీ, కేసీఆర్ మార్కు మైండ్ గేమ్‌లో ఇది కొత్తేమీ కాదు. ఫామ్‌హౌస్‌కు పరిమితమయ్యారనే దాడిని రేవంత్ తీవ్రతరం చేయడాన్ని బీఆర్ఎస్ అధినాయకత్వం ఒక డైవర్షన్ ప్లాన్ గానే అభివర్ణిస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వం తన 1,000 రోజుల పాలనా కాలంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, రైతుబంధు, రుణమాఫీ, హైడ్రా కూల్చివేతలు, మూసీ రీజువినేషన్ వివాదాల నుండి ప్రజా దృష్టిని మళ్లించడానికే రేవంత్ ఈ వ్యక్తిగత విమర్శల ఎత్తుగడను ఎంచుకున్నారని హరీష్ రావు వంటి సీనియర్ నేతలు వెంటనే గళమెత్తారు. రేవంత్ సృష్టిస్తున్న ఈ నెగెటివ్ నారేటివ్‌ను బ్రేక్ చేయడానికి కేసీఆర్ ఇప్పటికే అంతర్గతంగా ఐదు అంచెల ప్రతివ్యూహాన్ని సిద్ధం చేసుకున్నారు.కేసీఆర్ అమలు చేయబోయే మొదటి ప్రతివ్యూహం తెలంగాణ ఆత్మగౌరవ కార్డు . తాను కేవలం ఒక రాజకీయ నాయకుడిని మాత్రమే కాదని, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని తెచ్చిన పితామహుడిననే భావన ప్రజల్లో ఇప్పటికీ ఉంది. పదేళ్ల పాటు రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిన నన్ను, కేవలం కొన్ని రోజుల సభలకు హాజరు కాలేదన్న సాకుతో రేవంత్ అవమానిస్తున్నారు అనే సెంటిమెంట్‌ను క్షేత్రస్థాయికి తీసుకెళ్లడం ద్వారా, రేవంత్ చేస్తున్న విమర్శలను తెలంగాణ సాధకుడిపై జరుగుతున్న దాడి గా మలచడం కేసీఆర్ మొదటి ఎత్తుగడ.

# సింపతీ ఆయుధం సానుకూలతలు , సవాళ్లు



నిజామాబాద్, : తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత నిజామాబాద్‌లో నిర్వహించిన పాంచజన్య సంకల్ప సభ వేదికగా కన్నీళ్లు పెట్టుకోవడం రాష్ట్ర రాజకీయాల్లో కొత్త చర్చకు తెరలేపింది. ఢిల్లీ లిక్కర్ కేసుకు సంబంధించి జైలు జీవితం గడపడం, ఆ తదనంతర పరిణామాల్లో బిఆర్ఎస్ పార్టీ నుంచి తనను పక్కన పెట్టడం, కుటుంబపరంగా ఎదుర్కొన్న ఒంటరితనాన్ని గుర్తుచేసుకుంటూ ఆమె భావోద్వేగానికి లోనయ్యారు. భారత రాజకీయాల్లో కన్నీళ్లు, భావోద్వేగాలు ఎప్పుడూ అత్యంత ప్రభావవంతమైన సెంటిమెంట్ ఆయుధాలే. ప్రత్యేకించి మహిళా నాయకులు ప్రజా సమక్షంలో తమ ఆవేదనను వెళ్లగక్కినప్పుడు, ప్రజలు దానిని సొంత బిడ్డ లేదా సోదరి పడుతున్న కష్టం గా భావిస్తే అది బలమైన రాజకీయ సింపతీగా మారి ఓట్ల రూపంలో వ్యక్తమయ్యే అవకాశాలు పుష్కలంగా ఉంటాయి.నిజామాబాద్ కోడలిగా మీ ముందుకు వచ్చాను, మీ బిడ్డగా అడుగుతున్నాను అని కవిత పిలుపునివ్వడం ద్వారా పక్కా లోకల్ సెంటిమెంట్‌ను రగిల్చే ప్రయత్నం చేశారు. 2014లో ఎంపీగా గెలిచి, 2019లో ఓటమి చవిచూసిన నిజామాబాద్ మళ్లీ తన రాజకీయ పునరాగమనానికి సరైన వేదిక అని ఆమె భావిస్తున్నారు. బిఆర్ఎస్ నుంచి వేరుపడి తెలంగాణ రక్షణ సేన పేరిట కొత్త రాజకీయ ప్రయాణాన్ని ప్రారంభించిన ఈ తరుణంలో, తనకు జరిగిన అన్యాయాన్ని మరియు పడ్డ కష్టాలను ప్రజల ముందు ఉంచి సానుభూతి సాధించడం కవిత ముందస్తు రాజకీయ వ్యూహంలో అత్యంత కీలక భాగం. నాయకుల కన్నీళ్లు ఒక్కసారికి ప్రజల దృష్టిని ఆకర్షించగలవు. కానీ ఆ కన్నీళ్లను ఓట్లుగా మార్చాలంటే క్షేత్రస్థాయిలో సెంటిమెంట్‌కు తోడు బలమైన సంస్థాగత నిర్మాణమూ అవసరం. తెలంగాణలోని మహిళా ఓటర్లతో కవితకు బతుకమ్మ పండుగ ద్వారా మొదటి నుంచీ ప్రత్యేక అనుబంధం ఉంది. జైలు కష్టాలను, సొంత పార్టీలోనే సొంత నాయకులే పక్కన పెట్టారన్న ఆవేదనను బహిర్గతం చేయడం వల్ల ద్వితీయ శ్రేణి మహిళా కేడర్‌లో సానుభూతి వ్యక్తమయ్యే అవకాశం ఉంది. బిఆర్ఎస్ అసలైన టిఆర్ఎస్ పేరులోని తెలంగాణ గుండెచప్పుడును కోల్పోయిందని విమర్శిస్తూ, తాను తెలంగాణ రక్షణ సేన గా రావడం ద్వారా గులాబీ కేడర్‌ను తనవైపు తిప్పుకోవాలనేది ఆమె ప్లాన్. తాను అనుభవించిన శిక్ష అక్రమ కేసుల వల్ల వచ్చిందేనని నిరూపించుకునే ప్రయత్నం ఈ సభలో స్పష్టంగా కనిపించింది. కవిత సెంటిమెంట్ కార్డు ఉపయోగిస్తున్నప్పటికీ, కాంగ్రెస్, బీజేపీ, బిఆర్ఎస్లు ఆమెపై చేసిన అవినీతి ఆరోపణలను ప్రజలు ఎంతవరకు మర్చిపోతారు అనేది పెద్ద ప్రశ్న. లిక్కర్ కేసులో జైలుకు వెళ్లడంపై ప్రతిపక్షాలు వేసే విమర్శల దాడిని ఈ కన్నీళ్ల సెంటిమెంట్ దాటగలదా అనేది చూడాలి. కేవలం సానుభూతి మాత్రమే ఎన్నికలను గెలిపించలేదు. కొత్తగా పెట్టిన పార్టీకి గ్రామస్థాయిలో పోలింగ్ బూత్ కమిటీలు, బలమైన నాయకత్వం నిలబడకపోతే, ఓటర్ల సానుభూతి ఓటుగా మారకుండా కేవలం జాలి గానే మిగిలిపోయే ప్రమాదం ఉంది.రాజకీయాల్లో సానుభూతి అనేది ఒక ప్రారంభ పాయింట్ మాత్రమే గానీ, అది విజయాన్ని నిర్ణయించే ఆఖరి మెట్టు కాదు. గతంలో ఇందిరా గాంధీ నుంచి మొదలుకొని సోనియా గాంధీ, జగన్ మోహన్ రెడ్డి , జయమ్మ వరకు సెంటిమెంట్ వర్కవుట్ అయిన సందర్భాలు ఉన్నాయి. కానీ కవిత విషయంలో పరిస్థితులు భిన్నంగా ఉన్నాయి. ఒకవైపు కాంగ్రెస్ ప్రభుత్వం బలమైన సంక్షేమ పథకాలతో ఉండటం, మరోవైపు బీజేపీ నిజామాబాద్‌లో బలంగా పాతుకుపోవడం వల్ల పోటీ త్రిముఖంగా ఉంది. నిజామాబాద్ వేదికగా కవిత రగిల్చిన ఈ సెంటిమెంట్ మంటలు ఆమెకు రాజకీయంగా కొంత పునాదిని, ఉనికిని కల్పించవచ్చు. అయితే, ఈ సానుభూతిని కేవలం కన్నీళ్ల ప్రసంగాలకే పరిమితం చేయకుండా, ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడే స్ట్రాంగ్ లీడర్ గా రూపాంతరం చెందితేనే తెలంగాణ రక్షణ సేన సక్సెస్ అయ్యే అవకాశాలు ఉంటాయి.

# భవనాల్లో భద్రత డొల్ల

హైదరాబాద్, : హైదరాబాద్‌లోని పలు బహుళ అంతస్తుల భవనాలు, గేటెడ్ కమ్యూనిటీలలో ఇటీవల వరుసగా చోటుచేసుకున్న అగ్నిప్రమాదాలు నగర ప్రజల్లో తీవ్ర భయాందోళనలు రేకెత్తించాయి. ఈ ఘటనలను తీవ్రంగా పరిగణించిన గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ , తెలంగాణ రాష్ట్ర విపత్తు స్పందన, అగ్నిమాపక సేవల విభాగం సంయుక్తంగా రంగంలోకి దిగుతున్నాయి. నగరంలోని ప్రైవేట్, కమర్షియల్ మరియు రెసిడెన్షియల్ ఆకాశహర్మ్యాలలో అగ్నిమాపక రక్షణ నిబంధనలు సరిగ్గా అమలు జరుగుతున్నాయో లేదో తేల్చేందుకు విస్తృతస్థాయిలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించేందుకు అధికారులు కసరత్తు పూర్తి చేశారు. ఈ ఆకస్మిక తనిఖీలలో ప్రధానంగా భవనాలకు సంబంధించిన ఫైర్ నో ఆబ్జెక్షన్ సర్టిఫికేట్, ఆక్యుపెన్సీ సర్టిఫికేట్ ల చెల్లుబాటును పరిశీలించనున్నారు. అంతేకాకుండా, ప్రమాదం జరిగినప్పుడు తక్షణమే స్పందించాల్సిన ఆటోమేటిక్ ఫైర్ స్ప్రింక్లర్లు, స్మోక్ డిటెక్టర్లు, ఫైర్ హోస్ రీల్స్, అత్యవసర పంపులు సరైన కండిషన్‌లో పనిచేస్తున్నాయా లేదా అని గ్రౌండ్ లెవెల్‌లో చెక్ చేయనున్నారు. నిబంధనల ప్రకారం ఫైర్ సేఫ్టీ సిస్టమ్స్‌ను సక్రమంగా నిర్వహించని భవనాల యజమానులు మరియు రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ల కు తక్షణమే నోటీసులు జారీ చేయాలని యోచిస్తున్నారు



అన్నింటికంటే ముఖ్యంగా, అత్యవసర సమయంలో ప్రజల ప్రాణాలు కాపాడేందుకు కేటాయించిన రెఫ్యూజ్ ఏరియా ల వినియోగంపై అధికారులు కఠినమైన దృష్టి సారించనున్నారు. జాతీయ భవన నిర్మాణ నిబంధనల ప్రకారం ప్రతి కొన్ని అంతస్తుల మధ్య ఖాళీగా ఉంచాల్సిన ఈ స్థలాలను.. అనేకభవనాల్లో క్లబ్ హౌస్‌లుగా, వినోద కేంద్రాలుగా లేదా ఆఫీస్ స్పేస్‌లుగా నిబంధనలకు విరుద్ధంగా మార్చేశారనే ఆరోపణలు ఉన్నాయి.

# ఎస్‌బీఐలో 12,000 కొత్త ఉద్యోగాలు...

దేశంలోనే అతిపెద్ద ప్రభుత్వ రంగ బ్యాంక్ 'స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా' (ఎస్‌బీఐ), ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో భారీ స్థాయిలో ఉద్యోగ నియామకాలు, నెట్‌వర్క్ విస్తరణ చేపడుతోంది. దాదాపు 12,000 మంది సిబ్బందిని కొత్తగా నియమించుకోవడంతో పాటు, దేశవ్యాప్తంగా 200–250 శాఖలను ప్రారంభించనున్నట్లు ఎస్‌బీఐ ఛైర్మన్ సి.శ్రీనివాసులు శెట్టి వెల్లడించారు. క్లరికల్, ఆఫీసర్ క్యాడర్లలో 11,000- 12,000 నియామకాలు చేపడతామని తెలిపారు. పదవీ విరమణలు, పెరుగుతున్న వ్యాపార అవసరాలకు అనుగుణంగా ఈ నియామకాలు ఉంటాయని తెలిపారు. 2026 మార్చి చివరికి ఎస్‌బీఐ ఉద్యోగుల సంఖ్య 2.45 లక్షలుగా ఉంది. గత ఆర్థిక సంవత్సరంలో బ్యాంక్ 25,633 నియామకాలు చేపట్టింది. కొత్తగా ఏర్పడుతున్న నివాస ప్రాంతాలు, వాణిజ్యపరంగా అభివృద్ధి చెందుతున్న జిల్లాల్లో బ్యాంకింగ్ సేవలు విస్తరిస్తామన్నారు. కొన్ని శాఖల హేతుబద్ధీకరణ అనంతరం, 2026–27లో నికరంగా 200–250 శాఖలు పెరగనున్నాయని ఎస్‌బీఐ ఛైర్మన్ చెప్పారు. నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజీ (ఎన్ఎస్ఈ) రూ.30,000 కోట్ల ఐపీఓలో భాగంగా, ఆ సంస్థలో తమకున్న వాటాలో దాదాపు 1% వరకు ఎస్‌బీఐ గ్రూప్ విక్రయించనుంది. ఎన్ఎస్ఈలో ఎస్‌బీఐ 0.65% వాటాను, ఎస్‌బీఐ క్యాపిటల్ మార్కెట్స్ 0.35% వాటాను తగ్గించుకోనున్నాయి. ప్రస్తుతం ఎన్ఎస్ఈలో ఎస్‌బీఐకి 3.23%, ఎస్‌బీఐ క్యాప్‌నకు 4.33% వాటాలున్నాయి.
క్లరికల్, ఆఫీసర్ క్యాడర్లలో 11,000- 12,000 నియామకాలు చేపడతామని తెలిపారు. పదవీ విరమణలు, పెరుగుతున్న వ్యాపార అవసరాలకు అనుగుణంగా ఈ నియామకాలు ఉంటాయని తెలిపారు. 2026 మార్చి చివరికి ఎస్‌బీఐ ఉద్యోగుల సంఖ్య 2.45 లక్షలుగా ఉంది. ప్రస్తుతానికి ఇతర అనుబంధ సంస్థల్లో వాటాల విక్రయ ప్రణాళికలేవీ లేవని శెట్టి స్పష్టం చేశారు. ఈ ఏడాది జులైలో ఎస్‌బీఐ మ్యూచువల్ ఫండ్‌లో దాదాపు 10% వాటాను విక్రయించి, రూ.11,675 కోట్లు విజయవంతంగా సమీకరించినట్లు గుర్తు చేశారు.




# గ్రామీణ ప్రాంతాల నుంచే మూడోవంతు అమ్మకాలు



రాబోయే 3–4 ఏళ్లలో తమ అమ్మకాల్లో గ్రామీణ మార్కెట్ల వాటాయే 30% ఉండే అవకాశం ఉందని హ్యుందాయ్ మోటార్ ఇండియా (హెచ్ఎంఐఎల్) మేనేజింగ్ డైరెక్టర్ (ఎండీ), ముఖ్య కార్యనిర్వహణాధికారి (సీఈఓ) తరుణ్ గార్గ్ తెలిపారు. తమ మొత్తం అమ్మకాల్లో ఎస్‌యూవీ వాటా 68 శాతమని, గ్రామీణ కొనుగోళ్లలో ఎస్‌యూవీల వాటా 69 శాతంగా ఉందని పేర్కొన్నారు. కొత్తగా ప్రారంభిస్తున్న విక్రయశాలల్లో ప్రతి పదింటిలో ఆరు గ్రామీణ విపణుల్లోనే ఉంటున్నాయని చెప్పారు. కొత్తగా మధ్యశ్రేణి ఎస్‌యూవీ, కాంపాక్ట్ విద్యుత్తు ఎస్‌యూవీని ఆవిష్కరించబోతున్న సంస్థ, వీటి సాయంతో గ్రామీణ ప్రాంతాల్లో అమ్మకాలు మరింత పెరుగుతాయని ఆశిస్తున్నట్లు వెల్లడించారు. 2025–26 తొలి త్రైమాసికంలో తమ అమ్మకాల్లో గ్రామీణ వాటా 22.6% కాగా, 2026–27 ఇదే కాలంలో ఈ వాటా 25.9 శాతానికి పెరిగిందని తెలిపారు. 2026–27 ఏప్రిల్–ఆగస్టులో 2,47,980 కార్లు విక్రయించామని, 2025–26 ఇదేకాలంలో అమ్మిన 2,20,233 కార్ల కంటే ఇవి 12.6% అధికమని గార్గ్ పేర్కొన్నారు. ఇందులో గ్రామీణ అమ్మకాల్లో వృద్ధి 23% అయితే, పట్టణ ప్రాంత వృద్ధి 2.8 శాతమేనని వివరించారు. రోడ్ల వంటి మౌలిక వసతులు శరవేగంగా మెరుగు పడుతుండటమే, గ్రామీణ ప్రాంతాల్లో కార్ల అమ్మకాల వృద్ధికి దోహద పడుతోందని స్పష్టం చేశారు.

# బీమా పాలసీలన్నీ ఒకే చోట...




వివిధ బీమా కంపెనీల నుంచి కొనుగోలు చేసిన హెల్త్, లైఫ్, వెహికల్ పాలసీలను, వాటి రెన్యువల్ తేదీలను లేదా క్లెయిమ్ చేయని నగదు వివరాలను తెలుసుకోవడానికి పాత ఈమెయిళ్ల, డాక్యుమెంట్లు వెతుక్కోవడం ప్రతి పాలసీదారుడికి ఒక పెద్ద సమస్య. ఈ సమస్యను పరిష్కరించేందుకు భారతీయ బీమా నియంత్రణ మండలి (ఐఆర్‌డీఏఐ) 'పబ్లిక్ ఇన్సూరెన్స్ రిజిస్ట్రీ' (పీఐఆర్) అనే ఒక సరికొత్త డిజిటల్ మౌలిక సదుపాయాన్ని అందుబాటులోకి తెస్తోంది. ఇన్సూరెన్స్ సమాధాన్ సీఓఓ శిల్పా అరోరా వెల్లడించిన వివరాల ప్రకారం, ఈ కేంద్రీకృత వ్యవస్థ ద్వారా వినియోగదారులు తమ పాలసీలన్నింటినీ ఒకే చోట సులభంగా చూసుకోవడమే కాకుండా,
ఒక కంపెనీ నుంచి మరో కంపెనీకి మారడం (పోర్టబిలిటీ) కూడా అత్యంత సులభత రం కానుంది. కవరేజ్, రెన్యూవల్ తేదీలు, క్లెయిమ్స్, క్లెయిమ్ చేయని ప్రయోజనాలు వంటి వివరాలను సులభంగా చూసుకోవచ్చు. బీమా డిజిటల్ రిజిస్ట్రీ వ్యవస్థ కేవలం సమాచార సేకరణకే పరిమితం కాకుండా, బీమా రంగంలో పెద్ద సమస్యగా మారిన తప్పుడు అమ్మకాలకు (మిస్‌సెల్లింగ్) చెక్ పెట్టనుంది. ఏజెంట్లు చెప్పే మాటలపైనే ఆధారపడకుండా, పాలసీ కవరేజీ, మినహాయింపులను కస్టమర్లు స్వయంగా సరిచూసుకుని నిర్ణయం తీసుకోవచ్చు.
అంతేకాకుండా, క్లెయిమ్‌లు లేదా ఫిర్యాదుల సమయంలో వేర్వేరు సంస్థలకు పదేపదే ఒకే రకమైన పత్రాలను సమర్పించాల్సిన అవసరం లేకుండా క్లెయిమ్ ప్రక్రియ వేగవంతం అవుతుంది. సమాచారం అనుసంధానమై ఉంటే వెరిఫికేషన్, క్లెయిమ్ ప్రాసెసింగ్, ఫిర్యాదుల ట్రాకింగ్ మరింత సులభంగా, వేగంగా మారే అవకాశం ఉంది. అయితే ఇది ఎంతవరకు సాధ్యమవుతుందనేది రిజిస్ట్రీకి ఎన్ని సంస్థలు ఎలా అనుసంధానమవుతాయి, ఏ సేవలు అందుబాటులోకి వస్తాయి అనే దానిపై ఆధారపడి ఉంటుంది. వినియోగదారుడి అనుమతి, డేటా భద్రత వంటి అంశాలు కూడా కీలకం కానున్నాయి. ఈ రిజిస్ట్రీ వల్ల బీమా కంపెనీలకూ ప్రయోజనం ఉండనుంది. కస్టమర్ హిస్టరీపై స్పష్టత వచ్చి నకిలీ క్లెయిమ్‌లను అరికట్టడానికి, ఖర్చులను తగ్గించుకోవడానికి తోడ్పడుతుంది.

# 34 శాతం పెరిగిన ఇంటి నిర్మాణ ఖర్చు...



భారతీయ రియల్ ఎస్టేట్ రంగాన్ని ప్రస్తుతం 'ధరల మంట' తీవ్రంగా వేధిస్తోంది. ప్రముఖ ప్రాపర్టీ కన్సల్టెన్సీ సంస్థ అనరాక్ తాజా నివేదిక ప్రకారం, 2021 నుండి 2025 మధ్య దేశంలోని ప్రధాన 7 నగరాల్లో ఇళ్ల అమ్మకాల ధరలు ఏకంగా 59 శాతం పెరిగాయి. అయితే, ఇదే కాలంలో ఇళ్ల నిర్మాణ వ్యయం కేవలం 34 శాతం మాత్రమే పెరగడం గమనార్హం. ఈ రెండు అంశాల మధ్య ఉన్న 25 శాతం వ్యత్యాసం ఒకవైపు సామాన్యుల కొనుగోలు శక్తిపై తీవ్ర ప్రభావం చూపుతుండగా, మరోవైపు డెవలపర్ల లాభాల మార్జిన్‌పై ఒత్తిడి పెంచుతోంది.
ఈ ధరల పెరుగుదలలో 66 శాతం నిర్మాణ ఖర్చులకు సంబంధించింది కాగా, మిగిలిన 34 శాతం ఇతర పరిస్థితుల వల్ల సంభవించింది. ఇళ్ల ధరలు ఈ స్థాయిలో పెరగడానికి ప్రధాన కారణం ఆకాశాన్నంటుతున్న భూముల విలువలే. 2021 నుండి 2026 ప్రథమార్థం నాటికి ప్రధాన నగరాల్లో భూముల ధరలు 50 నుండి 120 శాతం వరకు పెరిగాయి. ముఖ్యంగా జాతీయ రాజధాని ప్రాంతం (ఎన్‌సీఆర్)లో 70–130 శాతం, బెంగళూరులో 60–120 శాతం వరకు భూముల ధరలు ఎగబాకాయి. మౌలిక సదుపాయాల అభివృద్ధి, నగరాల విస్తరణ, ప్రైమ్ లొకేషన్లకు ఉన్న డిమాండ్ కారణంగా ప్రాజెక్ట్ ప్రారంభానికి ముందే భూసేకరణ ఖర్చులు ఊహించని స్థాయికి చేరుకుంటున్నాయి. ఇది డెవలపర్లకు ప్రాజెక్ట్ వ్యయాన్ని నియంత్రించడంలో పెద్ద సవాలుగా మారింది. దీనికి తోడు పశ్చిమాసియాలో నెలకొన్న అంతర్జాతీయ ఉద్రిక్తతలు రియల్ ఎస్టేట్ రంగాన్ని మరింత దెబ్బతీశాయి. ఉక్కు, ఇంధనం, లాజిస్టిక్స్, ఫినిషింగ్ మెటీరియల్స్, ఎలక్ట్రికల్ ఖర్చులు పెరగడంతో నిర్మాణ వ్యయాలు అదనంగా 8 నుండి 10 శాతం పెరిగాయి. మౌలిక సదుపాయాల అభివృద్ధి, నగరాల విస్తరణ, ప్రైమ్ లొకేషన్లకు ఉన్న డిమాండ్ కారణంగా ప్రాజెక్ట్ ప్రారంభానికి ముందే భూసేకరణ ఖర్చులు ఊహించని స్థాయికి చేరుకుంటున్నాయి. ఇది డెవలపర్లకు ప్రాజెక్ట్ వ్యయాన్ని నియంత్రించడంలో పెద్ద సవాలుగా మారింది. ఇప్పటికే ఎక్కువ భాగం అమ్ముడైన ప్రాజెక్టుల నిర్మాణ వ్యయం పెరగడం వల్ల డెవలపర్లు ఆ భారాన్ని పాత కొనుగోలుదారులపై మోపలేక తమ లాభాలను కోల్పోతున్నారు. ఈ పరిస్థితి వల్ల ధరల పట్ల అత్యంత సున్నితంగా ఉండే బడ్జెట్ ఇళ్ల విభాగం తీవ్రంగా ప్రభావితమవుతుండగా, ప్రీమియం, లగ్జరీ హౌసింగ్ విభాగాలు మాత్రం ఈ ఒత్తిడిని కొంతవరకు తట్టుకోగలుగుతున్నాయి.

# అదానీకి ఫెడరల్ కోర్టు షాక్....




అనతికాలంలోనే కోటానుకోట్లకు పడగలెత్తిన అదానీ గ్రూపు సంస్థల అధినేత, బిజెపి పెద్దల సన్నిహితుడు గౌతమ్ అదానీకి అమెరికా ఫెడరల్ కోర్టులో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. సెక్యూరిటీలు, వైర్ ఫ్రాడ్ (వ్యక్తి లేదా సంస్థను మోసం చేసి వారి నుంచి డబ్బు, ఆస్తి, విలువైన సమాచారాన్ని దొంగిలించడానికి వివిధ ఎలక్ట్రానిక్ కమ్యూనికేషన్ మాధ్యమాలను ఉపయోగించడం) ఆరోపణలపై ఆయనతో పాటు సహచర నిందితులైన ఐదుగురిపై నమోదు చేసిన అభియోగాల ఉపసంహరణకు అమెరికా న్యాయ మంత్రిత్వ శాఖ చేసిన ప్రయత్నాలను ఫెడరల్ జడ్జి తిప్పికొట్టారు. గౌతమ్ అదానీ, సాగర్ అదానీ, వినీత్ జైన్‌లపై నమోదైన సెక్యూరిటీలు, వైర్ మోసం అభియోగాలను గత నెల 10న న్యూయార్క్ ఈస్టర్న్ జిల్లా కోర్టు న్యాయమూర్తి నికొలస్ గరాఫస్ కొట్టివేసిన సంగతి తెలిసిందే. నిందితులపై వచ్చిన ఆరోపణలపై తమ అధికారులు దర్యాప్తు జరిపారని భారత్ తెలిపిందని, అయితే మంత్రిత్వ శాఖ ఉదహరించిన భారత న్యాయ ఉత్తర్వులు దీనికి విరుద్ధంగా ఉన్నాయని న్యాయమర్తి తెలిపారు. అదానీలు, వినీత్ జైన్‌పై గత నెలలో అభియోగాలను కొట్టివేసిన న్యాయస్థానం మిగిలిన ఐదుగురు నిందితులపై మోసిన అభియోగాల విషయంలో తీర్పును రిజర్వ్ చేసింది. అభియోగాలను ఎందుకు కొట్టివేయాలో సవివరంగా కారణాలతో తెలియజేయాలని న్యాయ శాఖను ఆదేశించింది. తాత్కాలిక డిప్యూటీ ఆటార్నీ జనరల్‌గా బాధ్యతలు చేపట్టిన ట్రెంట్‌కాటర్ గత నెలల్లో పంపిన లేఖల్లో ఎలాంటి కొత్త ఆధారాలు లేవని న్యాయమూర్తి తన తాజా రూలింగ్‌లో ఎత్తిచూపారు. అభియోగాలు నమోదైన సహ నిందితులలో పునరుద్పాదక ఇంధన కంపెనీ అజూర్ పవర్ మాజీ ఎగ్జిక్యూటివ్‌లు గుప్తా, రూపేష్ అగర్వాల్‌తో పాటు అజూర్‌లో ప్రధాన పెట్టుబడిదారుగా ఉన్న కెనడా పెన్షన్ నిధిలో మాజీ ఎగ్జిక్యూటివ్‌లు అయిన కబానెస్, సౌరభ్ అగర్వాల్, మల్హోత్రా ఉన్నారు.

# యూపీఐ, అలీపే ప్లస్ డీల్‌కు బ్రేక్...




మనదేశ తక్షణ చెల్లింపుల వ్యవస్థ 'యూపీఐ'తో అనుసంధానం కావడానికి చైనాకు చెందిన యాంట్ గ్రూప్ అనుబంధ సంస్థ 'అలీపే ప్లస్ ' చేసిన ప్రతిపాదనకు కేంద్ర ప్రభుత్వం బ్రేక్ వేసింది. జాతీయ భద్రత, వినియోగదారుల డేటా నిల్వ, దుర్వినియోగం అయ్యే ముప్పు ఉందనే ఆందోళనలతో ఈ ప్రతిపాదనను భారత ప్రభుత్వం పక్కన పెట్టినట్లు తెలుస్తోంది. సింగపూర్ కేంద్రంగా పనిచేసే యాంట్ ఇంటర్నేషనల్ నేతృత్వంలోని అలీపే ప్లస్ సంస్థ, భారతీయులు ఆసియా దేశాల్లోని 15 కోట్లకు పైగా వ్యాపారుల వద్ద సులభంగా యూపీఐ చెల్లింపులు చేసేలా జనవరిలో ఈ ప్రతిపాదన తెచ్చింది. అయితే 2020 సరిహద్దు ఘర్షణల అనంతరం దౌత్య సంబంధాలు పుంజుకుంటున్నప్పటికీ, డిజిటల్ ఆర్థిక రంగంలో చైనా సంబంధిత సంస్థల ఎంట్రీ పట్ల విదేశాంగ, హోం మంత్రిత్వ శాఖలు అత్యంత జాగ్రత్త వహిస్తున్నాయి. డేటా ఉల్లంఘనలు, సైబర్ మోసాలు, మనీ లాండరింగ్ రిస్క్ పట్ల భారత చట్టాల అమలు సంస్థలు వ్యక్తపరిచిన సందేహాలే ఈ చర్చలు నిలిచిపోవడానికి ప్రధాన కారణమని సమాచారం. లావాదేవీల వల్ల వచ్చే ఆర్థిక ప్రయోజనాల కంటే దేశ భద్రత, పన్ను చెల్లింపుదారుల డేటా సంరక్షణకే భారత్ మొదటి ప్రాధాన్యత ఇస్తోంది. దీంతో చైనా కనెక్షన్ ఉన్న కంపెనీలపై కఠిన పరిశీలన కొనసాగుతుందని స్పష్టమవుతోంది.

# ఓలా ఎలక్ట్రిక్ కొత్త డీలర్ మోడల్




ఎలక్ట్రిక్ స్కూటర్ల మార్కెట్‌లో మరింత దూకుడు పెంచేందుకు ఓలా ఎలక్ట్రిక్ కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పటివరకు పూర్తిగా సొంత స్టోర్లపై ఆధారపడిన కంపెనీ, ఇకపై డీలర్ల ద్వారా రిటైల్ నెట్‌వర్క్‌ను విస్తరించనుంది. ఇందులో భాగంగా తొలి దశలో తెలంగాణ, రాజస్థాన్, తమిళనాడు, మహారాష్ట్ర, బీహార్, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో డీలర్లు నిర్వహించే స్టోర్లు ప్రారంభించింది. రాబోయే రెండు త్రైమాసికాల్లో దేశవ్యాప్తంగా 500కు పైగా డీలర్‌షిప్‌లను ఏర్పాటు చేయాలని కంపెనీ లక్ష్యంగా పెట్టుకుంది. ఆగస్టు 6న తన అమ్మకాలు, సర్వీస్ నెట్‌వర్క్‌ను డీలర్లకు అందుబాటులోకి తెచ్చిన నెలలోపే ఈ విస్తరణ మొదలైంది. ఐదేళ్ల క్రితం తొలి ఎలక్ట్రిక్ స్కూటర్‌ను మార్కెట్‌లోకి తీసుకొచ్చినప్పటి నుంచి ఓలా కంపెనీ యాజమాన్య రిటైల్ మోడల్‌పైనే నిర్వహిస్తోంది. ఇప్పుడు ఆ వ్యూహాన్ని మార్చి, ప్రాంతీయ మార్కెట్లలో వేగంగా విస్తరించేందుకు డీలర్ నెట్‌వర్క్‌ను ఉపయోగించుకోనుంది. ఈ కొత్త మోడల్‌తో చిన్న పట్టణాలు, ప్రాంతీయ మార్కెట్లలో ఈవీ స్కూటర్లను అందుబాటులో ఉంచడంతో పాటు అమ్మకాలు, సర్వీస్ విషయంలో కస్టమర్లకు వేగంగా స్పందించే వీలుంటుందని భావిస్తోంది.

# కార్పొరేట్ దురాశ వల్లే ప్రకృతి వైపరీత్యాలు



**న్యూఢిల్లీ :** నేపాల్ జలప్రళయం సహా ఇటీవల చోటుచేసుకున్న అనేక ప్రకృతి వైపరీత్యాలకు కార్పొరేట్ కంపెనీల దురాశే ప్రధానకారణమని, అపరిమిత లాభాల కోసం పర్యావరణాన్ని విధ్వంసం చేయడం వల్లే వినాశకర పరిస్థితులు నెలకొన్నాయని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఎం) పొలిట్‌బ్యూరో ఆందోళన వ్యక్తం చేసింది.
ఈ నెల ఈ నెల 4, 5 తేదీల్లో ఢిల్లీలోని పార్టీ ప్రధానకార్యాలయం ఎకెజి భవన్‌లో పొలిట్‌బ్యూరో సమావేశమై పలు అంశాలపై చర్చించింది. వాతావరణ మార్పులతో పాటు అయోధ్య రామాలయంలో విరాళాల కుంభకోణం, ప్రభుత్వ దుర్మార్గపు చర్యలను నిరసిస్తూ సాగుతున్న పోరాటాలు, నిరసన హక్కులను పాలకులు కాలరాస్తున్న వైనం, దేశంలో నెలకొన్న ఆర్థిక సంక్షభ పరిస్థితులు, కార్పొరేట్ కంపెనీలకు, అనుయాయులకు వివిధ రూపాల్లో ప్రజల సంపదను ప్రభుత్వం దోచిపెడున్నవైనం, అలాగే పార్టీ సంస్థాగత దిద్దుబాటు చర్యలపై చర్చలు జరిపింది. సమావేశ నిర్ణయాలను వివరిస్తూ నాడు ఒక ప్రకటన విడుదల చేసింది. కార్పొరేట్ దురాశతో జరుగుతున్న పర్యావరణ విధ్వంసమే ప్రకృతి విపత్తులకు కారణమని సిపిఎం పొలిట్‌బ్యూరో పేర్కొంది. వాతావరణ మార్పులు నిదర్శనంగా నేపాల్, చైనాల్లో వరదలు భీభత్సం సృష్టించడం, వందలాది మందిని బలిగొనడంపై తీవ్ర విచారం వ్యక్తం చేసింది.

## బద్దలైన అగ్నిపర్వతం ఇండోనేసియాలో ప్రకృతి విపత్తు



ఇండోనేసియాను మరోసారి ప్రకృతి విపత్తు భయాందోళనకు గురిచేస్తోంది. జావా, సుమత్రా దీవుల మధ్య ఉన్న సుండా జలసంధిలోని అనక్ క్రాకటౌ అగ్నిపర్వతం తెల్లవా రుజామున భారీగా విస్ఫోటనం చెందింది. అగ్ని పర్వతం నుంచి వెలువడిన దట్టమైన పొగ, బూడిద ఆకాశాన్ని కమ్మేశాయి. బూడిద మేఘాలు ఏకంగా 50 వేల అడుగుల ఎత్తుకు ఎగసిపడటంతో జకార్తా సహా పలు ప్రాంతాలపై ప్రభావం పడింది. దీంతో అప్రమత్తమైన అధికారులు విమాన రాకపోక లపై ఆంక్షలు విధించారు. ఇండోనేసియా జియో లాజికల్ ఏజెన్సీ ప్రకారం, అనక్ క్రాకటౌ అగ్ని పర్వతం శుక్రవారం నుంచే క్రియాశీలత సంకేతా లను చూపించింది. తెల్లవారు జామున 3.53 గంటలకు సుమారు 30 సెకన్ల పాటు విస్ఫో టనం సంభవించింది. అగ్నిపర్వతం వద్ద లావా జ్వాలలు ఎగసిపడుతున్న దృశ్యాలను అక్కడ ఏర్పా టు చేసిన క్లోజ్డ్- సర్క్యూట్ కెమెరాలు రికార్డు చేశాయి.
విస్ఫోటనం తీవ్రంగా ఉన్నప్పటికీ ఇప్పటి వరకు ఎలాంటి ప్రాణనష్టం సంభవించలేదు. ప్రజల ను పెద్దఎత్తున తరలిం చాల్సిన పరిస్థితి కూడా ఏర్ప డలేదు. అగ్నిపర్వ తానికి సమీపంలోని జనావా సాలు 16 కిలోమీటర్లకు పైగా దూరంలో ఉండటం తో తక్షణ ముప్పు తక్కువగా ఉన్నట్లు అధికారులు తెలిపారు. అనక్ క్రాకటౌ క్రియాశీల బిలం నుంచి కనీసం మూడు కిలోమీటర్ల దూరంలో ఉండాలని అధికా రులు స్థానికులు, పర్యాటకులను హెచ్చరించారు. అగ్నిపర్వత కార్యకలాపాలు మరింత పెరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జకార్తాతో పాటు సుమత్రా ద్వీపంలోని లాంపుంగ్ ప్రావిన్స్ లోని కొన్ని ప్రాంతాలకు బూడిద వ్యాపించింది. బాంటెన్, పశ్చిమ జావా ప్రాంతాలపై కూడా బూడిద మేఘాల ప్రభావం కనిపించింది. గాలుల దిశకు అనుగుణం గా బూడిద మేఘాలు మరిన్ని ప్రాంతాలకు విస్తరించే అవకాశం ఉండటంతో అధికారులు పరిస్థితిని నిశితంగా పర్యవేక్షిస్తున్నారు.

## మహిళలను కించపరిచేలా వ్యాఖ్యలు చేస్తే చర్యలు



చెన్నై : మహిళలను కించపరిచేలా వ్యాఖ్యలు చేస్తే ఎంతటి వారిపైనైనా చట్టం ప్రకారం చర్యలు తప్పవని తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ స్పష్టం చేశారు. అసెంబ్లీలో ఆయన చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. భావ ప్రకటనా స్వేచ్ఛను బాధ్యతాయుతంగా వినియోగించుకోవాలని విజయ్ సూచించారు. ప్రజలను,ముఖ్యంగా ... మహిళలను అవమానించే విధంగా మాట్లాడ టం సరికాదన్నారు. రాజకీయ విమర్శలకు స్వేచ్ఛ ఉన్నప్పటికీ.. మహిళలను కించపరిచే వ్యాఖ్యలకు మాత్రం అడ్డుపెట్టుకోలేమని స్పష్టం చేశారు.గతంలో అసెంబ్లీలో మాజీ ముఖ్యమంత్రి జయలలిత ఎదుర్కొన్న అవమానాలను కూడా ఆయన ప్రస్తావించారు. రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులు మరింత సమర్థంగా పనిచేయాలని విజయ్ అన్నారు. నేరాలు జరిగిన తర్వాత నిందితులను అరెస్టు చేయడం కంటే.. నేరాలు జరగకుండా ముందుగానే నిరోధించడమే పోలీసుల ప్రధాన బాధ్యత కావాలని పేర్కొన్నారు. చట్టాన్ని పాటించే ప్రజలకు పోలీసులు మిత్రులుగా, ఉల్లంఘించేవారికి కఠినంగా వ్యవహరించాలని సూచించారు. మహిళలు, చిన్నారులపై జరిగే నేరాల విషయంలో చర్యలు చేపట్టడంలో తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు.

## బిజెపిని ఓడించడమే లక్ష్యం సిపిఎం ప్రధాన కార్యదర్శి ఎంఎ బేబీ

**న్యూఢిల్లీ :** రానున్న ఉత్తరప్రదేశ్, పంజాబ్ అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి, సంఘ్‌పరివార్‌ను ఓడించడమే సిపిఎం లక్ష్యమని ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి ఎంఎ బేబీ స్పష్టం చేశారు. జంతర్‌మంతర్ విద్యార్థి ఉ ద్యమంతో పాటు దేశవ్యాప్తంగా జరుగుతున్న ప్రజా ఉద్యమాల ప్రభావం రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కనిపిస్తుందని ఆయన తెలిపారు.
సిపిఎం కేంద్ర కార్యాలయం (ఎకెజి భవన్)లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎంఎ బేబీ మాట్లాడారు. రెండు రోజుల పాటు జరిగిన సిపిఎం పొలిట్ బ్యూరో సమావేశం వివరాలను వెల్లడించారు. బిజెపి, సంఘ్‌పరివార్ శక్తులను ఓడించేందుకు ప్రజాస్వామ్య, లౌకిక శక్తుల ఐక్యతను బలోపేతం చేయడమే పార్టీ ప్రధాన లక్ష్యమని తెలిపారు. పంజాబ్‌లో బిజెపిని ఓడించే అవకాశాలు అత్యధికంగా ఉన్న అభ్యర్థికి సిపిఎం మద్దతు ఇస్తుందని తెలిపారు.
ఈ అంశంపై పంజాబ్ రాష్ట్ర కమిటీ ఇప్పటికే సమగ్రంగా చర్చించిందని, అవసరమైన నిర్ణయాలు తీసుకుంటుందని చెప్పారు. ఉత్తరప్రదేశ్‌లోనూ బిజెపిని ఓడించేందుకు సిపిఎం పనిచేస్తుందని తెలిపారు. మోడీ ప్రభుత్వం, సంఘ్‌పరివార్ కొంతకాలంగా దేశంలో సృష్టిస్తున్న భయానక వాతావరణాన్ని జంతర్‌మంతర్ విద్యార్థి ఉద్యమం బద్దలు కొట్టిందని




ఆయన అన్నారు. ఎలాంటి భయానికీ లొంగకుండా విద్యార్థులు మోడీ ప్రభుత్వాన్ని ప్రశ్నించారని తెలిపారు.
విద్యార్థి ఉద్యమం ముందు ప్రభుత్వం తలవచిందన్నారు. సిజెపి, ఎస్ఎఫ్ఐతో పాటు వామపక్ష విద్యార్థి సంఘాలు జంతర్‌మంతర్ ఉ ద్యమానికి నాయకత్వం వహించాయని చెప్పారు. ఈ ఉద్యమానికి ప్రజల నుంచి పెద్దఎత్తున మద్దతు లభించింద న్నారు. బీహార్‌లోని బంకిపూర్ ఉప ఎన్నికలో బిజెపికి ఎదురైన ఓటమి కూడా జంతర్‌మం తర్ ఉద్యమ ప్రభావానికి నిదర్శనమని అన్నారు.

## త్వరలో హర్మూజ్‌లో 'ఎక్స్‌క్లూజన్ జోన్' ఏర్పాటు..




అమెరికాతో తీవ్ర ఉద్రిక్తతలు కొనసాగుతున్న నేపథ్యంలో హర్మూజ్ జలసంధిపై ఇరాన్ సంచలన నిర్ణయం తీసుకుంది. ఈ జలసంధి సమీపంలో కొత్తగా ఓ 'ఎక్స్‌క్లూజన్ జోన్' (నిషేధిత ప్రాంతం) ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించింది. ఈ ప్రాంతంలోకి ప్రవేశించే ఏ నౌకపైన అయినా కఠిన ఆంక్షలు విధిస్తామని స్పష్టం చేసింది.
ఇరాన్ సుప్రీం నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ కార్యదర్శి మొహ్సెన్ రెజాయీ ప్రభుత్వ టీవీకి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ వివరాలు వెల్లడించారు. రాబోయే కొద్ది రోజుల్లో లేదా వారాల్లో ఈ జోన్‌ను అధికారికంగా ప్రకటిస్తామని తెలిపారు. అమెరికా నేవీ ఏర్పాటు చేసిన బ్లాకేడ్ లైన్ నుంచి ప్రారంభమై, హర్మూజ్ జలసంధి మీదుగా పర్షియన్ గల్ఫ్‌లోకి ఈ జోన్ విస్తరించి ఉంటుందని వివరించారు.
ఈ ప్రాంతంలోకి వచ్చే నౌకలను ఇరాన్ ఆంక్షల జాబితాలో చేర్చుతామని, ఇది వాటి ఇన్సూరెన్స్, భవిష్యత్ ప్రయాణాలపై ప్రభావం చూపుతుందని ఆయన హెచ్చరించారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ "హర్మూజ్ తెరిచే ఉంది" అని చెప్పడం ఓ "పెద్ద అబద్ధం" అని రెజాయీ కొట్టిపారేశారు. గతంలో రోజుకు 100కు పైగా నౌకలు ప్రయాణించే ఈ మార్గంలో, ఇప్పుడు కేవలం 7-8 నౌకలు మాత్రమే (అదీ ఇరాన్‌కు అవసరమైనవి) వెళ్తున్నాయని ఆయన పేర్కొన్నారు.

## పంజాబ్, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ అశ్వని కుమార్ మిశ్రా ప్రమాణం



చండీగఢ్ : పంజాబ్, హర్యానా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ అశ్వని కుమార్ మిశ్రా సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. చండీగఢ్‌లోని లోక్‌భవన్‌లో పంజాబ్ గవర్నర్ గులాబ్ చంద్ కటారియా ఆయనతో ప్రమాణం చేయించారు. జస్టిస్ మిశ్రా జూన్ నుంచి ఈ హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హర్యానా ముఖ్యమంత్రి నాయబ్ సింగ్ సైని,గవర్నర్ అషిమ్ కుమార్ ఘోష్, అసెంబ్లీ స్పీకర్ హర్విందర్ కళ్యాణ్, అకాలీ ఎమ్మెల్యే గనీవ్ కౌర్ మజీతియా, పంజాబ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.ఎ.పి. సిన్హాలు హాజరయ్యారు.

## ఆదివాసీల హక్కుల పరిరక్షణకు ఐక్యపోరాటం



న్యూఢిల్లీ : ఆదివాసీల హక్కుల పరిరక్షణ కోసం దేశవ్యాప్త ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయాలని ఆదివాసీ అధికార్ రాష్ట్రీయ మంచ్ (ఎఎఆర్ఎం) జాతీయ సదస్సు పిలుపునిచ్చింది.
ఆదివాసీల హక్కులపై దాడులను ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించ బోమని స్పష్టం చేసింది. నాడిక్కడ జివి మావలంకర్ హాల్‌లో 'ఆదివాసీ హక్కుల కోసం పోరాటం' జాతీయ సదస్సు జరిగింది.
సదస్సును ప్రారంభిస్తూ.. సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ మదన్ బి లోకూర్ మాట్లాడుతూ.. చట్టాలు అమల్లో ఉన్నప్పటికీ ఆదివాసీలకు భూమి, అడవులు, సహజ వనరులపై కల్పించిన హక్కులు పూర్తి స్థాయిలో అమలు కావడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామసభల అధికారాలను పక్కనపెట్టడం వల్ల ఆదివాసీల హక్కులు దెబ్బతింటున్నాయని పేర్కొన్నారు.

## బ్రిటిషర్లకు సింహస్వప్నం అల్లూరి

విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు గురించి తెలియని వారుండరు. మన్యం ప్రజల కోసం అలుపెరగని పోరాటం చేసి, వారి కోసం ప్రాణ త్యాగం చేసిన అమరుడైన అల్లూరి, అక్కడి ప్రజలకు దైవ సమానుడై, భారత స్వాతంత్ర్యం కోసం పోరాడిన యోధుడుగా, మన్యం వీరుడుగా, అగ్గి పిడుగుగా ప్రసిద్ధి గాంచిన పోరాట యోధుడు సీతారామరాజు. మన్యం ప్రజల హక్కుల కోసం, స్వాతంత్ర్యం కోసం పోరాడి 27 ఏళ్ల చిన్న వయసులోనే ప్రాణ త్యాగం చేసిన విప్లవ జ్యోతి అల్లూరి. ఆయన ఒక మహోజ్వల శక్తి. ఆయన జరిపిన సాయుధ పోరాటం స్వాతంత్ర్య ఉద్యమంలో ఒక ప్రత్యేక అధ్యాయం. మన్యం వాసుల కష్టాలను కడతేర్చటానికి, తెల్లదొరల దోపిడీని ఎదుర్కోవడానికి గిరిజనులకు అండగా నిలిచి పోరాటానికి సిద్ధ మై, చుట్టుపక్కల 30, 40 గ్రామాల ప్రజలకు రాజు నాయకుడయ్యాడు. పోలీసు స్టేషన్లపై దాడి చేసి ఆయుధాలు ఎత్తుకెళ్ళడంతో విప్లవం ప్రారంభమైంది. 1922 ఆగస్టు 19న మహారుద్రాభిషేకం చేసి చింతపల్లి పోలీసు దోపిడీకి నిశ్చయించుకొన్నారు. 1922 ఆగస్టు 22న మన్యంలో తిరుగు బాటు ప్రారంభం అయింది. రంపచోడవరం ఏజన్సీలోని చింతపల్లి పోలీసు స్టేషనుపై 300 మంది విప్లవ వీరులతో రాజు దాడిచేసి, రికార్డులను చింపివేసి, తుపాకులు, మందుగుండు సామాగ్రిని తీసుకు వెళ్ళారు. మొత్తం 11 తుపాకులు, 5 కత్తులు, 1390 తుపాకీ గుళ్ళు, 14 బాయొనెట్లు తీసుకువెళ్ళారు. ఏమేం తీసుకు వెళ్ళారో రికార్డు పుస్తకంలో రాసి, రాజు సంతకం చేసాడు. అదే ఉత్సాహంతో మరుసటి రోజే శరభన్నపాలెం వెళ్ళి, భోజనాలు చేసి ఆ రాత్రే ఆగస్టు 23న - కృష్ణదేవు పేట పోలీసు స్టేషనును ముట్టడించి, ఆయుధాలను తీసుకు వెళ్ళారు. ముందుగా పోలీసులను భయపెట్టి బయటకు పంపేశారు. 7 తుపాకులు, కొన్ని మందుగుండు పెట్టెలు మాత్రం లభించాయి. ఆగష్టు 24న - వరుసగా మూడవ రోజు - రాజవొమ్మంగి పోలీసు స్టేషనుపై దాడి చేసారు. అయితే ఈసారి పోలీసుల నుండి కొద్దిపాటి ప్రతిఘటన ఎదురైంది. అక్కడ ఆయుధాలు దోచుకోవడమే కాక, అక్కడ బందీగా ఉన్న వీరయ్య దొరను కూడా విడిపించారు. ఈ మూడు దాడులలోను మొత్తం 26 తుపాకులు, 2500కు పైగా మందుగుండు సామాగ్రి వీరికి వశమయ్యాయి. రామరాజు పోరాటంలో అత్యంత సాహసోపేతమైనది అడ్డతీగల పోలీసు స్టేషనుపై అక్టోబర్ 15న జరిపిన దాడి. మొదటి దాడులవలె కాక ముందే సమాచారం ఇచ్చి మరీ చేసిన దాడి ఇది. అక్టోబర్ 19న రంపచోడవరం స్టేషనును పట్టపగలే ముట్టడించారు. 4మాసాల విరామం తర్వాత1923 ఏప్రిల్ 17న రాజు కొద్దిమంది అనుచరులతో అన్నవరంలో ప్రత్యక్షమయ్యాడు. రాజు బృందం స్టేషనుకు వెళ్ళారు. విప్లవకారులు 1923 జూన్ 10న ధారకొండ, కొండకంబేరు మీదుగా మల్కనగిరి వెళ్ళి పోలీసు స్టేషను, ట్రెజరీపై దాడి చేసారు .2-9-1923న రామవరం ప్రాంతానికి కమాండర్‌గా ఉన్న అండర్‌వుడ్ సైనికులకు, మన్యం వీరులకు భీకరమైన పోరాటం జరిగింది. సెప్టెంబర్ లో రాజు ముఖ్య అనుచరుడైన గాము మల్లుదొర పోలీసులకు దొరికి పోయాడు. సెప్టెంబరు 22న విప్లవ కారులు పాడేరు పోలీస్ స్టేషన్‌పై దాడి చేశారు. అక్టోబరు 26న గూడెం సైనిక స్థావరంపై దాడి చేశారు. మన్యం ప్రజలు ఎన్ని బాధలు పడుతున్నారో వివరించి, వారికి ఈ బాధలనుండి విముక్తి ప్రసాదించడానికి తాను లొంగి పోవాలని నిశ్చయించు కున్నట్లు చెప్పాడు. తనను ప్రభుత్వానికి పట్టి ఇచ్చినవారికి పదివేల రూపాయల బహుమతి లభిస్తుందని, కనుక తనను ప్రభుత్వానికి పట్టి ఇమ్మని కోరాడు. కాని తాను అటువంటి నీచమైన పని చేయ జాలనని మునసబు తిరస్కరించాడు. తరువాత,1924 మే 7న కొయ్యూరు గ్రామ సమీపం నుండి, ఒక పశువుల కాపరి ద్వారా తనున్న చోటును పోలీసులకు కబురు పంపాడట. ఏటి ఒడ్డున స్నానం చేస్తూ ఉండగా పోలీసులు చుట్టుముట్టి రాజును బంధించారు. కొయ్యూరులో విడిది చేసి ఉన్న మేజర్ గుడాల్ వద్ద రాజును హాజరు పరిచారు.

## కలవరం గురిచేస్తోన్న ఆకునూరి నివేదిక..

ప్రతి ఊరికి ఒక గుడి ఉంటుందో లేదో కానీ బడి మాత్రం ఉంటుంది. బడి ప్రాధాన్యత అలాంటిది. ఒకవేళ ప్రభుత్వ పాఠశాల కానీ ప్రైవేటు పాఠశాల కానీ లేకపోయినా కనీసం ఆ ఊర్లో ఎవరో చదువుకున్న వ్యక్తి అయినా నలుగురిని కూర్చోబెట్టుకుని ఏదో నేర్పుతుంటాడు. చదువుకు అనాది నుండి అదే ప్రాముఖ్యత. ఎవరైనా తాము చదివిన బడిని, పాఠాలు చెప్పిన ఉపాధ్యాయులను అంత తొందరగా మరువలేరు. బడి పట్ల అభిమానం, గురువుల పట్ల గౌరవం ఏనాడు తరగవు. బడితో ఉండే అనుబంధం చిరకాలం నిలుస్తుంది. చిన్ననాటి బడి గురువులు కనపడగానే సహజంగానే మనసు గతం లోతుల్లోకి వెళ్లిపోతుంది. మన తెలంగాణ విద్యా కమిషన్ ఊళ్ళలోని పాఠశాలలను విలీనం చేసి ప్రతి మండలంలో విద్యార్థుల సంఖ్యను బట్టి మూడు లేదా నాలుగు తెలంగాణ పబ్లిక్ స్కూల్స్‌ను ఏర్పాటు చేయమని సిఫార్సు చేయగా రాష్ట్ర ప్రభుత్వం అందుకు అంగీకరించి నిధులు కేటాయించి రంగంలోనికి దిగుతున్నది. మనం చిన్నతనంలో చదువుకున్న ప్రాథమిక, ప్రాథమిక ఉన్నత, సెకండరీ పాఠశాలలన్నీ కలిసిపోయి ఒకే పాఠశాలగా ఇంటర్మీడియట్‌వరకు నడుస్తాయట. వివిధ యాజమాన్యాలతో నేడు నడుస్తున్న 28 రకాల పాఠశాలలన్నీ మాయమై మూడు లేదా నాలుగు రకాలు మాత్రమే మనకు కనబడతాయి. అంతేకాదు ప్రభుత్వ ఉపాధ్యాయులు కూడా క్రమంగా తగ్గిపోయి కాలక్రమంలో కాంట్రాక్టు టీచర్లే ఈ పబ్లిక్ స్కూల్స్‌లో పాఠాలు చెప్తారు. జూనియర్ కళాశాలలు, ఇంటర్మీడియట్ బోర్డు కూడా రద్దు కాబోతున్నాయి. ఇంటర్ ప్రథమ సంవత్సరానికి వార్షిక పరీక్షలు కూడా ఉండవు. ఈ పెను మార్పులన్నీ విద్యా విధానాన్ని ఏం చేస్తాయో కానీ మొత్తం మీద ఒక గందరగోళ పరిస్థితి మాత్రం ప్రస్తుతం నెలకొని ఉంది. ఇంటర్మీడియట్ తర్వాత ఇంజినీరింగ్, అగ్రికల్చర్ బిఎస్‌సి, ఫార్మసీ లాంటి కోర్సులు చదవడానికి కూడా ప్రవేశ పరీక్షలు ఉండవు. కేవలం ఇంటర్‌లో మార్కుల ప్రాతిపదికన సీట్ల కేటాయింపు జరుగుతుంది. అవి అలాగే కొనసాగితే సంతోషించాల్సిన పరిస్థితి. తెలంగాణ విద్యా కమిషన్ ఆకునూరి మురళి అనే ఒక ఐఎఎస్ అధికారి నేతృత్వంలోని టీం రాష్ట్రంలోని 35 పాఠశాలలు తిరిగి తల్లిదండ్రులతో, విద్యార్థులతో సమావేశాలు జరిపి 54 సెమినార్లు నిర్వహించి ఐదు రాష్ట్రాలు, మూడు విదేశాలు పర్యటించి దాదాపు 18 నెలల కాలంలో ఇచ్చిన నివేదికలో 434 సిఫార్సులు చేసి విద్యావేత్తలను, ఉపాధ్యాయ సంఘాలను, ముఖ్యంగా విద్యాభిమానులను ఆశ్చర్యములోనేకాక ఆగ్రహానికి గురిచేసింది. ప్రభుత్వ విద్యను, ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తామని, ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలకు మంగళం పాడుతామని ప్రభుత్వం పదేపదే చెప్పడమే కానీ గత రెండున్నర ఏళ్లలో అందుకు చేసిందేమీ లేదు.


# 'లెగసీ' రిలీజ్ డేట్ ఫిక్స్..



విశ్వక్ సేన్ కథానాయకుడిగా నటిస్తున్న చిత్రం 'లెగసీ' విడుదల తేదీ ఖరారైంది. ఇంటెన్స్ పొలిటికల్ యాక్షన్ డ్రామాగా రూపొందుతున్న ఈ చిత్రం డిసెంబర్ 4న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది. సాయికిరణ్ రెడ్డి దైదా రచన, దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని కలాహి మీడియా బ్యానర్‌పై నిర్మిస్తున్నారు. యశ్వంత్ దగ్గుమాటి, సాయి కిరణ్ రెడ్డి దైదా నిర్మిస్తున్న ఈ చిత్రానికి సంజయ్ సాంబ్రాణి, వి.వి.ఎన్. ప్రసాద్ సహ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. చిత్ర విడుదల తేదీని అధికారికంగా ప్రకటిస్తూ మేకర్స్ ఓ స్ట్రైకింగ్ రిలీజ్ డేట్ పోస్టర్‌ను విడుదల చేశారు.

విశ్వక్ సేన్, ఏక్తా రాథోడ్ కనిపిస్తున్న ఈ కొత్త పోస్టర్ ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. పవర్‌ఫుల్ పొలిటికల్ బ్యాక్‌డ్రాప్‌లో తెరకెక్కుతున్న ఈ సినిమాలో అధికారం, కుటుంబం, ప్రేమ, ద్రోహం వంటి అంశాల మధ్య జరిగే ఆసక్తికర సంఘర్షణను ఆవిష్కరించనున్నారు. తన తండ్రి వదిలిన వారసత్వం కారణంగా ప్రమాదకరమైన ప్రపంచంలోకి అడుగుపెట్టిన ఓ యువకుడి ప్రయాణంలో విశ్వక్ సేన్ పాత్ర సాగుతుంది. ఈ చిత్రంలో హిందీ నటుడు కే కే మీనన్ అత్యంత శక్తివంతమైన ప్రతినాయకుడి పాత్రలో నటిస్తున్నారు.

## ఊహకందని రేంజ్‌లో 'వారణాసి'



దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి, సూపర్‌స్టార్ మహేష్ బాబు కాంబినేషన్‌లో వస్తున్న భారీ ప్రాజెక్ట్ 'వారణాసి'. గ్లోబల్ బ్యూటీ ప్రియాంక చోప్రా హీరోయిన్‌గా నటిస్తుండగా, మలయాళ వర్స టైల్ యాక్టర్ పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలో కనిపించనున్నారు. కేఎల్ నారాయణ, ఎస్ఎస్ కార్తికేయ నిర్మిస్తున్న ఈ భారీ అడ్వెంచరస్ ఫిల్మ్‌కు ఆస్కార్ విన్నర్ ఎం.ఎం. కీరవాణి సంగీతం అందిస్తున్నారు. ప్రస్తుతం చిత్రీకరణ దశలో ఉన్న ఈ ప్రాజెక్ట్‌పై రోజూ ఏదో ఒక వార్త సోషల్ మీడియాలో విపరీతంగా హల్ చల్ చేస్తూనే ఉంటుంది. ఈనేపథ్యంలో.. తాజాగా, ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన రాజమౌళి, ఈ సినిమా రేంజ్ ఏ స్థాయిలో ఉండబోతోందో చెప్పి మైండ్ బ్లాక్ చేశారు. "నా కెరీర్‌లోనే 'వారణాసి' అత్యంత భారీ, ప్రతిష్టాత్మకమైన చిత్రం. నాకు సాహసాలు, అడ్వెంచర్ కాన్సెప్ట్స్ అంటే ఎంతో ఇష్టం. ఆ ఉద్దేశంతోనే ఈ కథను ప్రారంభించాం. కానీ ప్రాసెస్ మొదలయ్యాక దీని స్కేల్ ఊహించని విధంగా పెరిగిపోతూ వచ్చింది" అని ఆయన చెప్పుకొచ్చారు. ఇక ఈ సినిమా బ్యాక్‌డ్రాప్ గురించి మాట్లాడుతూ.. "ఈ కథ ప్రేక్షకులను అంటార్కిటికా మంచు కొండల నుంచి ఆఫ్రికా అడవుల వరకు తీసుకెళ్తుంది. అంతటితో ఆగకుండా త్రేతాయుగంలో శ్రీరాముడి కాలానికి కూడా కథ ప్రయాణిస్తుంది. అక్కడ భారీ దైవిక రూపాలను, సరికొత్త లోకాన్ని చూస్తారు. అయితే ఈ విజువల్ వండర్స్, ట్రావెల్ వెనుక ఒక తండ్రి, కొడుకు మధ్య ఉండే అత్యంత బలమైన ఎమోషనల్ బాండింగ్ ఉంటుంది. అదే ఈ సినిమాకు అసలైన మూలం" అని రాజమౌళి పేర్కొన్నారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతుండగా.. ప్రేక్షకుల్లో అంచనాలు మరింత పెరిగాయి.

## మమ్ముట్టి-దుల్కర్ సల్మాన్ నిర్మాణంలో మేళా!

మలయాళ మెగాస్టార్ మమ్ముట్టి వరుసగా విభిన్నమైన కథలతో సరికొత్త సినిమాలు చేస్తూ ప్రేక్షకులను అలరిస్తున్నారు. ఓ వైపు హీరోగా నటిస్తూనే అతిథి పాత్రల్లోనూ తనదైన నటనతో అందరినీ ఆశ్చర్యపరుస్తున్నారు. ప్రస్తుతం ధనుష్ హీరోగా చేస్తున్న 'ఓమ్' సినిమాలో కీలక పాత్రలో నటిస్తున్నారు మమ్ముట్టి. ఇక ఈ మూవీ విడుదల కాకముందే.. ఆయన సొంత నిర్మాణ సంస్థ అయిన 'మమ్ముట్టి కంపెనీ' బ్యానర్‌పై మరో ప్రాజెక్ట్‌ను అనౌన్స్ చేసి అభిమానులకు సర్‌ప్రైజ్ ఇచ్చారు. మమ్ముట్టి ప్రధాన పాత్రలో నటిస్తుండటంతో పాటు నిర్మిస్తున్నారు. 'మమ్ముట్టి కంపెనీ' బ్యానర్‌లో ప్రొడక్షన్ నంబర్ 9గా ఈ ప్రాజెక్ట్ తెరకెక్కుతోంది. తాజాగా, ఈ ప్రతిష్టాత్మక చిత్రానికి 'మేళా' అనే ఆసక్తికరమైన టైటిల్‌ను ఖరారు చేస్తూ, దానికి సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టర్‌ను కూడా మేకర్స్ సోషల్ మీడియా ద్వారా విడుదల చేశారు. ఇక ఇందులో ఇంట్లో అన్ని వస్తువులు చెల్లచెదురు కాగా.. మమ్ముట్టి బ్లాక్ డ్రెస్‌లో పవర్ ఫుల్ లుక్‌తో అదరగొట్టారు. 'ఫాలిమి' వంటి సూపర్ హిట్



కామెడీ డ్రామాతో దర్శకుడిగా మంచి పేరు తెచ్చుకున్న నితీష్ సహదేవ్ ఈ చిత్రానికి తెరకెక్కిస్తున్నారు.

## వయసు ముఖ్యం కాదు.. క్యారెక్టర్ డెప్తే కీలకం



నేషనల్ అవార్డ్ విన్నర్ మనోజ్ బాజ్‌పాయ్ ప్రధాన పాత్రలో నటించిన లేటెస్ట్ సినిమా 'లాస్ట్ మ్యాన్ ఇన్ టవర్'. దర్శకుడు బెన్ రేఖి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రంలో బోమన్ ఇరానీ, దివ్య దత్తా కీలక పాత్రలో నటించారు. టాలీవుడ్ హీరో రానా దగ్గుబాటికి చెందిన స్పిరిట్ మీడియా సంస్థ ఈ సినిమాను రిలీజ్ చేస్తోంది.

షూటింగ్ పూర్తి చేసుకుని సెప్టెంబర్ 11న థియేటర్స్‌లోకి రాబోతుంది. ఈనేపథ్యంలో..

తాజాగా, ముంబైలోని అంధేరి వెస్ట్ ప్రాంతంలో నిర్వహించిన ప్రమోషన్స్‌లో మనోజ్ పాల్గొని కీలక వ్యాఖ్యలు చేశారు. నటన,పాత్రల ఎంపిక గురించి తన అభిప్రాయాలను మీడియాతో పంచుకున్నారు.

సినిమాల్లో కొన్ని నిర్దిష్టమైన వయస్సు ఉన్న పాత్రల్లో నటించడం గురించి నటులు పెద్దగా ఆలోచించరని ఆయన స్పష్టం చేశారు.

## అందమైన ప్రేమకథ



హీరో సంగీత్ శోభన్ నటిస్తున్న కొత్త సినిమా 'అంతా రాములోరు చూస్కుంటారు'. అనస్వర రాజన్ హీరోయిన్. శ్రావణి సమర్పణలో ధీరజ్ మొగిలినేని ఎంటర్ టైన్ మెంట్, వి.జి.బి. ఎంటర్ టైన్ మెంట్ బ్యానర్స్ పై ధీరజ్ మొగిలినేని, గిరిబాబు వల్లభనేని నిర్మిస్తున్నారు. డైరెక్టర్ పల్నాటి సూర్యప్రతాప్ రూపొందిస్తున్నారు. ఆదివారం ఈ సినిమా టైటిల్ గ్లింప్స్ ఆవిష్కరణ వేడుకను నిర్వహించారు. ప్రొడ్యూసర్ గిరిబాబు వల్లభనేని మాట్లాడుతూ,'ఎంటర్ టైన్ మెంట్ తో కూడిన లవ్ స్టోరీతో మా సినిమాను నిర్మిస్తున్నాం' అని అన్నారు. 'మా మూవీలో హీరో , హీరోయిన్ క్యారెక్టర్స్ మధ్య కెమిస్ట్రీ చాలా బాగుంటుంది. వీళ్ల పెయిర్ మనందరినీ మోటివేట్ చేస్తుంది. సినిమా చూస్తున్నప్పుడు ఒక మంచి జంట అనే ఫీల్ కలిగిస్తారు. గోదావరి బ్యాక్ డ్రాప్ లో రూపొందించిన చిత్రమిది. అంతా రాములోరు చూస్కుంటారు అనే టైటిల్ మేము ఊరికే పెట్టలేదు. దాని వెనక కాన్సెప్ట్ ఉంది' అని డైరెక్టర్ పల్నాటి సూర్యప్రతాప్ తెలిపారు. ప్రొడ్యూసర్ ధీరజ్ మొగిలినేని మాట్లాడుతూ,'నువ్వు నాకు నచ్చావ్, నువ్వు లేక నేను లేను లాంటి ప్లెజెంట్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్స్ అంటే నాకు చాలా ఇష్టం. ఆ తరహాలో ఈ చిత్రాన్ని నిర్మించాను. మనమంతా ఈ సినిమాతో ప్రేమలో పడతాం' అని చెప్పారు. 'మా మూవీ టైటిల్ గ్లింప్స్ మీకు నచ్చిందని నమ్ముతున్నాను. మా మూవీని కూడా థియేటర్స్ లో ఎంజాయ్ చేస్తారు. సినిమాలోని ప్రతి సీన్ మీకు బాగా నచ్చుతుంది. ఈ చిత్రంలోని శిరీష, మారుతి క్యారెక్టర్స్ ను మీరు ప్రేమిస్తారని ఆశిస్తున్నాం' అని అనస్వర రాజన్ అన్నారు. హీరో సంగీత్ శోభన్ మాట్లాడుతూ,'ఇది లవ్ స్టోరీతో పాటు బ్యూటిఫుల్ ఫీల్ గుడ్ ఫిలిం. మీరు సినిమా చూస్తున్నప్పుడు ఈ మారుతి మిమ్మల్ని నవ్విస్తాడు, ఏడిపిస్తాడు, అతని మీద మీకు జాలి కలుగుతుంది, చిరాకేస్తుంది. ఏంట్రా వీడు ఇలా ఉన్నాడు అనే ఫీల్ కూడా వస్తుంది. ప్రేక్షకులు ఈ పాత్రను ఓన్ చేసుకుని చూస్తారు అనే నమ్మకం కథ విన్నప్పుడే కలిగింది. ఈ సినిమాలో ఆద్యంతం మీ ఫేస్ మీద ఒక స్మైల్ వచ్చేలా సీన్స్ ఉంటాయి' అని తెలిపారు.

## ఇదొక రూటెడ్ అండ్ రస్టిక్ సినిమా: రవితేజ



హీరో రవితేజ సోదరుడు రఘు కుమారుడు మాధవ్ భూపతిరాజు 'మారెమ్మ' చిత్రంతో హీరోగా టాలీవుడ్ ఎంట్రీ ఇస్తున్నాడు. మంచాల నాగరాజు దర్శకత్వంలో మోక్ష ఆర్ట్స్ బ్యానర్‌పై మయూర్ రెడ్డి బంగారు నిర్మిస్తున్న ఈ మూవీ సెప్టెంబర్ 10న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రాబోతున్నది. ఈ క్రమంలోనే తాజాగా సినిమా ప్రీ-రిలీజ్ ఈవెంట్‌ను గ్రాండ్‌గా నిర్వహించారు టీమ్.

'నేను 'మారెమ్మ' సినిమా చూశాను. చాలా రూటెడ్ అండ్ రస్టిక్‌గా ఉంది. రియల్ ఇన్సిడెంట్స్ ఆధారంగా తెరకెక్కించిన ఈ మూవీ నాకు చాలా చాలా బాగా నచ్చింది. డెఫినెట్‌గా ప్రేక్షకులకు కూడా బాగా నచ్చుతుంది. నాగరాజుకు ఇది మొదటి సినిమా అయినప్పటికీ చాలా అద్భుతంగా దర్శకత్వం వహించారు. ఇలాంటి సబ్జెక్ట్‌ను మాధవ్‌తో చేయడం చాలా బాగుంది. తమ్ముడు మాధవ్ బాగున్నాడు. మాధవ్ తన ట్రాన్స్‌ఫర్మేషన్‌ను పర్ఫెక్ట్‌గా చూపించాడు' అంటూ ప్రశంసలు కురిపించాడు. ఇక హీరో మాధవ్ భూపతి రాజు మాట్లాడుతూ.. 'ఫస్ట్ అన్నయ్యకే థాంక్యూ చెప్పాలి అనుకుంటున్నాను.. ఎందుకంటే చిన్నప్పటి ఆయన్ని, ఆయన సినిమాలను చూస్తూ పెరిగాను.

## ఓటీటీలోకి విశ్వనాథ్ అండ్ సన్స్....

కోలీవుడ్ స్టార్ సూర్య హీరోగా, వెంకీ అట్లూరి దర్శకత్వంలో వచ్చిన చిత్రం 'విశ్వనాథ్ అండ్ సన్స్'. యంగ్ అండ్ గ్లామరస్ బ్యూటీ మమిత బైజు హీరోయిన్‌గా నటించిన ఈ చిత్రానికి మ్యూజిక్ సెన్సేషన్

జి.వి. ప్రకాష్ కుమార్ అద్భుతమైన పాటలు, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందించారు. ప్రముఖ నిర్మాణ సంస్థలు సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, శ్రీకర స్టూడియోస్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్స్‌పై నిర్మాతలు సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య అత్యంత భారీగా నిర్మించిన ఈ మూవీ భారీ అంచనాల మధ్య ఆగస్టు 14న ప్రేక్షకుల ముందుకు వచ్చి బ్లాక్ బస్టర్ హిట్ అందుకుంది. థియేటర్స్‌లో సూపర్ సక్సెస్ అందుకున్న 'విశ్వనాథ్ అండ్ సన్స్' ఇప్పుడు ఓటీటీ ప్రియులను అలరించేందుకు సిద్ధం అయింది.

యంగ్ అండ్ గ్లామరస్ బ్యూటీ మమిత బైజు హీరోయిన్‌గా నటించిన ఈ చిత్రానికి మ్యూజిక్ సెన్సేషన్ జి.వి. ప్రకాష్ కుమార్ అద్భుతమైన పాటలు, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందించారు. ఈ సినిమా డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్‌ఫ్లిక్స్ సొంతం చేసుకోగా..

సెప్టెంబర్ 11 నుంచి తమిళం, తెలుగు, హిందీ, కన్నడతో పాటు మలయాళ భాషల్లో రానుందని తెలుస్తుండగా.. దీనిపై అఫీషియల్ అప్డేట్ రావాల్సి ఉంది



Edited, Printed, Published & Owned by PUSALA SRINIVAS, Printed at D.K. Publications,2-3-691/1/A CPL Main Road, Amberpet, Hyderabad and Published # Do.No. 2-2-1075/20/E/1, Opp. Bathukammakunta, Bagh Amberpet, Hyderabad - 13. Editor : PUSALA SRINIVAS, RNI. NO. APTEL/2008/26737. Cell: 9603754136, 9949653944 E-mail: dkchaatimpu80@gmail.com